



















కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 4, జూన్ 2026 16 పేజీలు

పుష్కరాలకు అవసరమైన నిధులు సమకూర్చుతాం..



16లో







పశుగ్రాసం ఓదెల దేవస్థానమున వితరణ

కాల్వశ్రీరాంపూర్. ప్రభాతవార్త



మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పడాల కుమారస్వామి మాజీ ఎంపీటీసీ పడాల స్వప్న కుమార స్వామి లు తన ట్రాక్టర్ లో ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానమునకు బుధవారం పశుగ్రాసం తరలించారు తన వ్యవసాయ భూమితో పాటు ఇతర వ్యవసాయ భూముల్లో ఉన్న పశుగ్రాసంను కట్టలు కట్టించి పశుగ్రాసం కట్టలను తన సొంత ట్రాక్టర్లో తీసుకెళ్లి ఓదెల దేవస్థానంలో ఉన్న ఆవుల మేత కోసం తరలించినట్లు ఆయన తెలిపారు. పశు గ్రాసం కాల్చకుండా పశువుల కోసం ఉపయోగించాలని కుమార్ స్వామి పలురైతులను కోరారు.

ఇన్స్టక్టర్లు, ఆయాల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

డీఈఓ జి. శారదా



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఇన్స్టక్టర్లు, ఆయాల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి అని డీఈఓ జి. శారదా తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలు, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, హైదరాబాద్ సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు సంచాలకుల ఉత్తర్వుల మేరకు జిల్లాలో 202627 విద్యా సంవత్సరానికి నూతనంగా 48 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ 48 ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన 10 నెలల గౌరవ వేతనంతో పనిచేసేందుకు ప్రీ ప్రైమరీ ఇన్స్టక్టర్లు, ఆయాల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రీ ప్రైమరీ ఇన్స్టక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని, ప్రారంభ బాల్య విద్య లేదా ప్రాథమిక బోధనలో అర్హతలు కలిగిన అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. అలాగే ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని పేర్కొన్నారు.

మృతురాలి కుటుంబానికి సుందరం ఫౌండేషన్ చేయూత


రామగిరి ప్రభాతవార్త:



నిరుపేద మృతురాలి కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ చేయూత నందించి తన ఉదారతను చాటుకున్నాడు. కమాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దాసరిపల్లె కు చెందిన దాసరి అన్నపూర్ణ ఇటీవల వడదెబ్బ తో మృతి చెందింది. సమాచారం అందుకున్న బోనాల వెంకటస్వామి పటేల్ ఫౌండేషన్ సభ్యులను పంపి వారి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు, 25 కిలోల బియ్యం అందజేశారు.ఈకార్యక్రమంలో దాసరి బ్రహ్మయ్య,దాసరి సందీప్, తనుశ్రీ, కృష్ణ, కవిత, రాజ్ కుమార్, ప్రణయ్, ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దండే తిరుపతి, ప్రసాద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం ఆదివారం పేట గ్రామానికి చెందిన బుడిగే కమల ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్ బుధవారం దశదిన కార్యక్రమం లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట తిప్పని శ్యామ్ గౌడ్ తదితరులున్నారు.

సింగరేణిలో తెలంగాణ సంబురాలు

ఉత్తమ ఉద్యోగులకు సన్మానం.. ఆకట్టుకున్న ప్రదర్శనలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సింగరేణి రామగుండం ఏరియా1 ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గోదావరి కళా ప్రాంగణం, జీఎం కాలనీ మైదానంలో జరిగిన వేడుకలకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సింగరేణి ప్రగతిని ప్రతిబింబిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ముందుగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ప్రారంభించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి తెలంగాణ సాధనకు కృషి చేసిన అమరవీరులు, ఉద్యమకారులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ.. అనేక త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని ఆకాంక్షి ంచారు.వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సింగరేణి అభివృద్ధి ఫొటో



గ్యాలరీ, వివిధ అవగాహన స్టాళ్లు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యార్థులు, సేవా సమితి సభ్యులు, స్థానిక కళాకారులు ప్రదర్శించిన జానపద నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. చిన్నారుల ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా వివిధ గనులు, శాఖల్లో విశేష ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, అధికారులను ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవా సమితి సభ్యులను కూడా అభినందించి పురస్కారాలు ప్రదానం చేశారు. కొత్తగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి వేడుకలకు ఎంపికైన జాంగేటి సమ్మయ్య, గోదావరిఖని స్థాయి వేడుకలకు ఎంపికైన చాట్ల చంద్రమోహన్‌లను ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, ఏఐటీయూసీ డివ్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న మెడికల్ బోర్డులను తక్షణమే నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జీడీకే11 గనిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం రామగుండం1 ఏరియాలోని గనులు, విభాగాల్లో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు.సింగరేణిలో గత 14 నెలలుగా మెడికల్ బోర్డులు నిర్వహించకపోవడంతో అనేక మంది కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాజిరెడ్డి తెలిపారు. అనారోగ్య సమస్యలతో విధులు నిర్వహించలేకపోతున్న కార్మికులు కుటుంబ పోషణకు కూడా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం, యాజమాన్యం, గుర్తింపు సంఘాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు.డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, ఉద్యోగ నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారికి వెంటనే నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. గతంలో కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాల్లో చేరిన డిపెండెంట్లను విజిలెన్స్ పేరుతో వేధించడం ఆపాలని కోరారు.సింగరేణికి ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.54 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, గైర్హాజరు పేరుతో కార్మికులను తొలగించే చర్యలను విరమించుకోవాలని అన్నారు. పెర్క్విజిట్స్‌పై చెల్లించిన ఆదాయపన్నును యాజమాన్యమే తిరిగి కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పెరగాలంటే కొత్త గనుల ప్రారంభానికి కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలని సూచించారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామమూర్తి, నూనె కొమరయ్య, వడ్డేపల్లి శంకర్, చెల్పూరి సతీష్, పోలాడి శ్రీనివాసరావు, ముదుంపల్లి రాజేశం, దూట శేషగిరి, కొండ్ర అంజయ్య, పల్లె సురేందర్, ఉప్పులేటి జనగామ మల్లేష్, తిరుపతి, వాసార్ల జోసెఫ్, అప్సర్ పాషా, అడ్డగట్ల గోపి, పర్లపల్లి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లేకుండా ఇందిరమ్మ గృహప్రవేశాలు ఎలా చేస్తారు..?

సర్పంచులపై ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆగ్రహం..

మానకొండూర్,ప్రభాతవార్త : రాష్ట్ర



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే లేకుండా మీరు ఎలా చేస్తారని సర్పంచులపై మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మానకొండూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలు అని, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తాగు లేదన్నారు. పంచాయతీల అభివృద్ధి సర్పంచుల లక్ష్యం కావాలన్నారు. సర్పంచులు ఏ పార్టీ వారైనప్పటికీ అభివృద్ధి విషయంలో తమ వద్దకు వస్తే తప్పకుండా తోడ్పాటునందిస్తానని తెలిపారు. ఇటీవల మండలంలోని మూడు గ్రామాలలో ఇందిరమ్మ గృహప్రవేశాలకు ఎమ్మెల్యే ను ఆహ్వానించాల్సిన బాధ్యత మీది కాదా అని మూడు గ్రామాల సర్పంచులపై ఎమ్మెల్యే మండిపడుతూ, ఆ సర్పంచులకు నోటీసులు జారీ చేయాలని మండల అధికారికి సూచించారు. ప్రభుత్వ పథకంలో ఎమ్మెల్యేను భాగస్వాములను సర్పంచులు చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.గ్రామాల అభివృద్ధి, పారిశుద్ధం, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, క్లోరినేషన్, రోడ్ల అభివృద్ధి, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని, గ్రామ సభలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం పాటించడం ద్వారా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చని అన్నారు.ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి వీవీ వరలక్ష్మి, మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డిఈఓ రామును సన్మానించిన పిఆర్‌టియు నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా నుండి 126 మంది విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించిన సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము ను బుధవారం పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు 2026 ఎస్ ఎస్ సి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి జగిత్యాల జిల్లాకు చెందిన 126 మంది విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లాను రెండో స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యాధికారి కే రామును సన్మానించిన పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి

వరి పంటకు బదులుగా పప్పు ధాన్యాల పంటలు సాగు చేయాలి

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, బత్తిన శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని రైతులు వరి, మొక్కజొన్న పంటలకు బదులుగా పప్పు ధాన్యాల పంటలు సాగు చేయాలని చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బత్తిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తన, ఎరువులు, పురుగుమందుల డీలర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ,,, ఎల్నినో ప్రభావం దృష్ట్యా రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని డీలర్లకు సూచించారు. జిల్లాలో అవసరమైన విత్తనాలు, ఎరువులు, పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎరువుల డీలర్లు విధిగా ఈపాస్ యంత్రాల ద్వారానే విక్రయాలు నిర్వహించాలని, తద్వారా యూరియా వంటి ఎరువులు రైతులకు అందుబాటులో ఉంటాయని, గతంలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన వారిపై నమోదైన కేసులను గుర్తు చేస్తూ, అటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకు జిల్లా కలెక్టర్ అనుమతితో ప్రత్యేక 'టాస్క్ ఫోర్స్ కమిటీ'ని ఏర్పాటు చేశామని, ఈ కమిటీలో వ్యవసాయ శాఖ ఏడిఏ ఎం. శ్రీనాథ్, విత్తన ధృవీకరణ సంస్థ ఏడిఏ ప్రశాంతి, పోలీస్ శాఖ నుండి సుల్తానాబాద్ ఏఎసఐ వి. లచ్చిరెడ్డి, రవాణా శాఖ ఏఎమ్‌వీ ఇన్‌స్పెక్టర్ పానుగంటి వంశీకృష్ణ, విత్తన సంస్థ మేనేజర్ భిక్షం సభ్యులుగా ఉంటారని వెల్లడించారు. ఈ బృందం 24 గంటలు పర్యవేక్షిస్తుందని, రాత్రి వేళల్లో కూడా తనిఖీలు నిర్వహిస్తామని, ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, గతంలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన వారిపై నమోదైన కేసులను గుర్తు చేస్తూ, అటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల ,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కాంతారావు, శ్రీనాథ్, అంజని, వ్యవసాయ అధికారులు, పోలీస్ శాఖ సీఐలు, స్టేషన్ హౌస్ అధికారులు, విత్తన ధృవీకరణ సంస్థ ఏడిఏ ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కిక్‌బాక్సింగ్ పోటీల్లో పెద్దపల్లి విద్యార్థి గురువీర్ సింగ్‌కు స్వర్ణ పతకం

బీఎంఆర్ కరాటే అండ్ కిక్ బాక్సింగ్ అకాడమీ కోచ్ కర్ర వెంకటేష్

ఒడిశాలో జరిగిన జూనియర్ నేషనల్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జాతీయ కిక్‌బాక్సింగ్ పోటీల్లో పెద్దపల్లి విద్యార్థి గురువీర్ సింగ్ కు స్వర్ణ పతకం సాధించినట్లు బీఎంఆర్ కరాటే అండ్ కిక్‌బాక్సింగ్ అకాడమీ కోచ్ కర్ర వెంకటేష్ తెలిపారు. బుధవారం ఒడిశాలో నిర్వహించిన జూనియర్ నేషనల్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో పెద్దపల్లి బీఎంఆర్ కరాటే అండ్ కిక్‌బాక్సింగ్ అకాడమీ విద్యార్థి గురువీర్ సింగ్ బంగారు పతకం సాధించి జిల్లా ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో చాటాడు. మే 30 నుంచి జూన్ 3 వరకు ఒడిశాలోని కేటీ గ్లోబల్ హైస్కూల్‌లో వాకో ఇండియా కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జూనియర్ నేషనల్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో గురువీర్ సింగ్ 51 కేజీల విభాగం కే1 ఫైట్ విభాగంలో పోటీ పడి అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. కోచ్ కర్ర వెంకటేష్ మాట్లాడుతూ గురువీర్ సింగ్ సాధించిన ఈ విజయంపై వాకో ఇండియా కిక్‌బాక్సింగ్ ప్రెసిడెంట్ సంతోష్ అగర్వాల్, తెలంగాణ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు, జనరల్ సెక్రటరీ మహిపాల్, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కుమార్, బీఎంఆర్ అకాడమీ వ్యవస్థాపకుడు సంతోష్, కోచ్ కర్ర వెంకటేష్ అభినందనలు తెలియజేశారని పేర్కొన్నారు. గురువీర్ సింగ్ భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించి మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.



గంజాయి విక్రయిస్తున్న

ఇద్దరు నిందితుల అరెస్ట్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ఎన్‌టీపీసీ పోలీసులు గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితుల అరెస్ట్ చేశారు. ఎసఐ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పట్టుకుని, వారి వద్ద నుంచి 748 గ్రాముల గంజాయి, 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.37,500 ఉంటుంది. నిందితుల్లో రామగుండం ప్రాంతానికి చెందిన బోరే కిషన్, ఎన్‌టీపీసీ ఇందిరమ్మ కాలనీ ప్రాంతానికి చెందిన లింగంపల్లి శ్రావణ్ కుమార్ ఉన్నారు. వీరు కాకుండా మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఎన్‌టీపీసీ ఎసఐ ఉదయ్ కిరణ్ పోలీసు సిబ్బందితో కలిసి బీ పవర్ హౌస్ టర్నింగ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా వీరు అనుమానాస్పదంగా సంచరిస్తూ కనిపించారు. పోలీసు సిబ్బంది వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయిని కొనుగోలు చేసి కొంత వినియోగించడంతో పాటు మిగిలిన గంజాయిని ఎన్‌టీపీసీ ప్రాంతంలో కూలీ పనులు చేసే ఇతర రాష్ట్రాల కార్మికులకు విక్రయించేందుకు తీసుకువచ్చినట్లు ఒప్పుకున్నారు. పంచుల సమక్షంలో నిర్వహించిన తనిఖీల్లో వారి వద్ద ఉన్న బ్యాగులో గంజాయి లభ్యమైంది. గంజాయి అక్రమరవాణాను అడ్డుకుని, చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న ఎన్‌టీపీసీ ఎసఐ ఉదయ్ కిరణ్, పోలీసు సిబ్బందిని ఏసీపీ గోదావరిఖని రమేష్, రామగుండం సీఐ కృష్ణకుమార్ తో పాటు ఉన్నతాధికారులు అభినందించారు అని ఎన్‌టీపీసీ ఎసఐ ఉదయ్ కిరణ్ వివరించారు.

పోలీసు కస్టడీకి సుబోధ్ గ్యాంగ్

నాలుగు రోజులకు అనుమతి

చిక్కుముడి వీడేనా...

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



పిఎంజె జ్యూవెలరీ దుకాణంలో జరిగిన దోపిడి ఘటనలో ప్రధాన సూత్రధారిగా భావించిన సుబోధ్ సింగ్ ను విచారించేందుకు కోర్టు అనుమతించింది. గత నెలలో జరిగిన దోపిడీ కేసులో కేసు నమోదు చేసి పలుకోనాల్లో విచారించిన పోలీసులు దోపిడిలో పాల్గొన్న నిందితుడితోపాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారిగా భావించిన సుబోధ్ సింగ్ ను బీహార్ జైల్లో ఉండగా పిటి వారంటీ పై తీసుకువచ్చి కరీంనగర్ కోర్టులో హాజరు పరిచారు. రిమాండ్ కు తరలించిన రోజే కస్టడీకి అనుమతించాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా వాయిదా వేసిన కోర్టు బుధవారం అనుమతించింది. నాలుగు రోజులపాటు విచారించేందుకు అనుమతించాలని కోరగా కోర్టు అనుమతించడంతో సుబోద్ తో పాటు గతంలో రిమాండ్ చేసిన ముగ్గురుని కూడా పోలీసులు విచారించనున్నారు. పోలీసు కస్టడీ విచారణలో నిందితులు ఎలాంటి వాస్తవాలు బయటపడతారో నన్ను ఆసక్తి పోలీస్ శాఖలో నెలకొని ఉంది. మరోవైపు ఈ దోపిడీ కేసు వాస్తవాలు వెలుగు చూస్తే ఈ గ్యాంగ్ దేశవ్యాప్తంగా చేసిన మరెన్నో దోపిడీలు కూడా వెలుగు చూసే అవకాశం ఉంది.

కారు బోల్తా తప్పిన ప్రమాదం

ముస్తాబాద్ ప్రభాత వార్త:



కామారెడ్డి నుండి ముస్తాబాద్ వైపు వస్తున్న కారు బోల్తాపడిన ఘటన నమాపూర్ గ్రామములో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం నమపుర్, చిప్పలపెల్లి గ్రామాల మధ్య కారు పల్టీలు కొట్టి ప్రమాదం జరిగినది. ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్థానికులు తెలిపారు.

నేరాలు-దారుణాలు

స్కూల్ బస్ ఢీకొని బాలిక మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక చిన్నారి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి .త్రీ టౌన్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన పెద్ది.లక్ష్మీ తన కూతురు వాత్సవి (7) తో కలిసి భర్త లేకపోవడంతో చంద్రగిరి.సాయికుమార్‌తో కలిసి ఉంటుంది. సాయికుమార్ తల్లి విజయ లక్ష్మీ కూతురు వాత్సవి ను తీసుకొని రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన స్కూల్ బస్ డికొట్టింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించిగా కొద్దిసేపటికే వాత్సవి మృతిచెందింది.విజయ ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నది.చిన్నారి తల్లి లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన బస్ డ్రైవర్ గంగిపల్లి రమేష్ పై కేస్ నమోదు చేసినట్లు సిఐ తిరుమల్ తెలిపారు.

యువతి అదృశ్యం

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త :



కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన పల్లి పావని (25) అనే యువతి అదృష్టమైనట్లు ఏ ఎస్ ఐ తిరుమల బాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నరసయ్య కూతురైన పావని మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో సిరిసిల్ల కి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి రాత్రి అయినా తిరిగి రాలేదని తెలిపారు. ఆందోళనకు గురైన తండ్రి నరసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమన్నారు. పావని ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

ఆస్తి కోసం తన కొడుకును చంపారని ? తల్లి ఫిర్యాదు

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన అల్లెపు రాజయ్య (48) అనునా కొడుకు అనుమానాస్పద స్థితిలో మరణించినట్లు మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలిసిందని ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. కుటుంబ సభ్యులు, మృతుడి తల్లి, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత నాలుగైదు రోజులుగా ఆస్తికి సంబంధించి రిజిస్ట్రేషన్ విషయం లో కొడుకు, కోడలు పిల్లలకు గొడవలు జరుగుతున్నాయని, ఇదే క్రమంలో మంగళవారం మధ్యాహ్నం నుండి వారి రూముకు తాళాలు వేసి ఉన్నాయనీ, ఇంట్లో మాత్రం ఫ్యాన్ తిరుగుతున్న శబ్దం వినిపించిందని రాత్రి వరకు కూడా అలాగే తాళాలు వేసే ఉన్నాయి అని మృతుడు రాజయ్య యొక్క తల్లి అల్లెపు కొమరవ్వ తెలిపినది. బుధవారం రోజున ఉదయం అందాద 6:30 గంటల సమయంలో అల్లెపు రాజయ్య యొక్క భార్య ఇంటిలో ఏడుస్తున్నట్లు శబ్దం వినిపించగ రాజయ్య యొక్క తల్లి వెళ్లి చూసేసరికి తన కొడుకు ఇంటిలో గల ముందు రూమ్ లో నేలపై చనిపోయి ఉన్నాడని తెలిపింది. దగ్గరకు వెళ్లి చూడగా తన కొడుకు రాజయ్య గొంతుపై కమలిన గుర్తులు ఉన్నాయని, గత కొద్ది రోజుల నుండి రాజయ్యకు అతని భార్యతో పిల్లలకు భూమి రిజిస్ట్రేషన్ విషయంలో గొడవలు జరుగుతున్నాయని తన తల్లి తెలిపినది. రాజయ్య యొక్క తల్లి అయిన అల్లెపు కొమరవ్వ కు తన కొడుకు మరణం పై అనుమానం ఉన్నదని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి శవ పరీక్ష నిమిత్తం కరీంనగర్ గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించడం జరిగినట్లు ఎస్సై పృథ్వీదర్ గౌడ్ తెలిపారు. స్థానికులు సైతం మృతి పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తికి గాయాలు



ప్రభాత వార్త కోనరావుపేట: కోనరావుపేట మండల కేంద్రంలోని ఊరు చివ ర ఉన్న కాల్వర్టు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురైన ఘటన మంగళవారం చోటుచేసు కుంది. ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన వేముల్ల శ్రీనివాస్ సిరిసిల్ల నుంచి ఎగ్లాస్పూర్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, కోనరావుపేట సమీపంలోని కాల్వర్టు వద్ద వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. ఈ ప్రమాదంలో శ్రీనివాస్‌కు గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన ప్రయాణికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం గాయపడిన శ్రీనివాస్‌ను 108 సిబ్బంది సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిం చారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పల్లెల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం ద్వారా మాత్రమే సాధ్యం

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రభాతవార్త కథలాపూర్,



పల్లెల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు,బుధవారం కథలాపూర్ మండలం తండ్రియాల, దూలురు,గంభీర్పూర్, గ్రామంల్లో పలు కుల సంఘాలుకు ప్రొసీడింగ్స్ లను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారుతండ్రియాల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు,అనంతరం బొమ్మన గ్రామంలో పెద్దమ్మతల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,కుల సంఘాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో దూలూర్ సర్పంచ్ రజియా బేగం అజీమ్. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్. పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్య. జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ. పిడుగు తిరుపతిరెడ్డి.అల్లూరి దేవా రెడ్డి. పులిహరిప్రసాద్. గడీల గంగా ప్రసాద్. అల్లకొండ లింగం గౌడ్. భూపెల్లి రాజా గంగారాం తదితరులు పాల్గొన్నారు

వేసవిలో దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ శ్రీధర్ రెడ్డి

మేడిపల్లి, ప్రభాతవార్త:



వేసవి కాలంలో ప్రజలు తమ స్వగ్రామాలు, బంధువుల ఇళ్లు, విహారయాత్రలకు వెళ్లే సందర్భాలు ఎక్కువగా ఉండటంతో దొంగతనాలు జరిగే అవకాశాలు పెరుగుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేడిపల్లి ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి సూచించారు. మేడిపల్లి, భీమారం మండలాల ప్రజలకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజుల పాటు బయటకు వెళ్లే వారు నగదు, బంగారు ఆభరణాలను బ్యాంకుల్లో భద్రపరచుకోవాలని తెలిపారు. రాత్రి వేళల్లో ఆరుబయట నిద్రించే మహిళలు మెడలో బంగారు ఆభరణాలు ధరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాల నియంత్రణకు తోడ్పాటు అందించవచ్చని పేర్కొన్నారు. అలాగే కరెంటు మోటార్లు, ద్విచక్ర వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో ఉంచి తాళాలు వేయాలని సూచించారు.గ్రామాల్లో లేదా కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనించిన వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే దొంగతనాలను అరికట్టడం సాధ్యమవుతుందని ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

రైతులు ఇబ్బంది పడకుండా దాన్యం కొనుగోలు పూర్తి చేస్తాం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త :



రైతుల సహకారంతో చొప్పదండి నియోజకవర్గం లో 90 శాతం దాన్యం కొనుగోలు చేసినట్లు మరో మూడు నాలుగు రోజుల్లో మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. బుధవారం గంగాధర మండలం నాగిరెడ్డిపూరు లో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....దాన్యం కొనుగోలు పై ప్రతిపక్షాలు ఎన్నో ఆరోపణలు చేశాయని ధాన్యం కొనుగోలు చేయడం లేదని లారీలు రావడం లేదని బురద జల్లె ప్రయత్నం చేశారని దుయబట్టరు ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణ చేసిన ముసలి కన్నీరు కాల్చిన రైతులు వారిని నమ్ములేదని అన్నారు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలపై నిత్యం పర్యవేక్షణ చేస్తూ కొనుగోలు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు అన్ని సమస్యలకు అధిగమించి జూన్ మొదటి వారంలోనే ధాన్యం కొనుగోలు పూర్తి చేయనున్నట్లు తెలిపారు నియోజకవర్గంలో ధాన్యం సేకరణ పది రోజులు ఆలస్యమైనా రైతుల సహకారంతో సకాలంలో పూర్తి చేసినట్లు తెలిపారు ధాన్యం కొనుగోలు చేసిన మూడు నాలుగు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీవో డి.రాము,సర్పంచ్ గునుకొండ బాబు,ఆకుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

జూన్ మొదటి వారంలోగా కొనుగోళ్ళు పూర్తి చేస్తాం

రైతులకు అండగా ఉంటుంది కాంగ్రెస్ ప్రభుత్వం

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గం లో రైతులందరి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 90!! కు పైగా ధాన్యం సేకరణ పూర్తి అయింది. ధాన్యం సేకరణ పూర్తయిన రైతులకు సంబంధించిన దాన్యం డబ్బులు ఇప్పటికే వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు వరి ధాన్యం కొనుగోళ్లపై బుధవారం విలేకరులతో మాట్లాడుతూ దురదృష్టవశాత్తు ఈసారి పది రోజులు ఆలస్యంగా ధాన్యం సేకరణ చేసిన కూడా ఈ టైం లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఏ కష్టం లేకుండా, వారు ఎలాంటి నష్టపోకుండా సరైన సమయంలో ధాన్యాన్ని సేకరించి, ధాన్యం సేకరణ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇంకొక్క దాదాపు 5 నుండి 10 శాతం రైతుల కళ్ళల్లోనే ధాన్యం ఉంది దానిని కూడా మూడు రోజుల్లో ప్రతి సెంటర్ ను కూడా పూర్తిచేసి రైతులకు అండగా ఉంటుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మరొక్కసారి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. ఈ విషయంపై ప్రతిపక్షాలు మేము ధాన్యం కొండలేమని, రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నామంటూ, లారీలు పంపిస్తే లేము అంటూ నానా రాద్ధాంతం సృష్టించడం జరిగిందన్నారు. అయినా వీటన్నింటిని అధిగమించి జూన్ మొదటి వారం లోపలనే 100 శాతానికి పైగా ధాన్యాన్ని సేకరణ పూర్తి చేసి ప్రతి కల్లాన్ని కూడా, ప్రతి సెంటర్ ను కూడా మూసివేస్తామని ఎమ్మెల్యే సత్యం పేర్కొన్నారు. ధన్య సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించిన రైతాంగానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

అడవుల రక్షణ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మల్యాల/ ప్రభాతవార్త



అడవులు, వన్య ప్రాణుల తోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని జిల్లా అటవీ అధికారి రవిప్రసాద్ అన్నారు, బుధవారం పల్లె ప్రగతి అటవీ వారోత్సవాల లో భాగంగా మండలంలోని కొండగట్టు అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏరియాలో అధికారులు సిబ్బంది కలిసి పర్యావరణం, ప్లాస్టిక్ నివారణ పై సైకిల్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు, అడవుల రక్షణ వన్య ప్రాణుల సంరక్షణతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడాలని పేర్కొన్నారు, ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వస్తువులను తొలగించారు, కార్యక్రమంలో పరిష్కరించి కొడిమ్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి గులాం మోహినుద్దీన్, డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాస్, దేవదాస్ ,సుబ్బారావు శ్రీకాంత్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు అశ్విని, ప్రవీణ్ కుమార్, ఫిరోజ్ ,రాజేశం తోపాటు క్యాంపు బేస్ వాచర్లు పాల్గొన్నారు,

కోరుట్ల వార్త



మహిళా ఇన్స్ట్రక్టర్లు, ఆయాల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల పరిధిలోని ఎంఫీయూపీఎస్ ఒడ్డాడ్, ఎంఫీపీఎస్ రాగోజిపేట, ఎంఫీపీఎస్ మన్నెగూడెం, ఎంఫీపీఎస్ గోవిందారం పాఠశాలల్లో ప్రిప్రైమరీ తరగతుల నిర్వహణ కోసం మహిళా ఇన్స్ట్రక్టర్లు, ఆయాల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి యాళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ జూన్ 3 నుండి జూన్ 6 సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హతతో పాటు ప్రీప్రైమరీ ట్రైనింగ్ సర్టిఫికెట్ కలిగిన మహిళా అభ్యర్థులు అర్హులని, స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, ఈ నియామకాల్లో కూడా స్థానిక అభ్యర్థులకే ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు.ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువపత్రాల రెండు అటెస్టెడ్ సెట్లు, ఒరిజినల్ సర్టిఫికెట్లతో కలిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భీమారం కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని సూచించారు.ఎంపికైన ఇన్స్ట్రక్టర్లకు నెలకు రూ.8,000, ఆయాలకు రూ.6,000 గౌరవ వేతనం అందజేయనున్నట్లు మండల విద్యాధికారి యాళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు.

పంట పొలాల సంరక్షణపై అవగాహన

కోరుట్ల రూరల్ , ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో కేత్ బచావో అభియాన్ కార్యక్రమం పంట పొలాల సంరక్షణ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిని ఆర్.నాగమణి మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడాలని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. వరి కొయ్యకళ్లకు నిప్పు పెట్టకూడదని, అలాంటి చర్యల వల్ల నేల సారవంతత దెబ్బతినడంతో పాటు అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 27 ప్రకారం ఈ సూచనలను అతిక్రమించే రైతులపై గ్రామ పంచాయితీలు జరిమానాలు విధించే చర్యలు తీసుకుంటాయన్నారు. ఈ వానాకాలం లో రైతులు తప్పకుండా సన్నారకాలను సాగు చేయాలని సూచించారు. గ్రామ సర్పంచ్ గంగారెడ్డి ఏఈవో ఫమీనా, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన తూడి లచ్చన్న

గంగాధర,ప్రభాత వార్త :



మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన ఉండేటి దుర్గయ్య గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు నిరుపేద కుటుంబని చెందినవారు అవడంతో టి ఎల్ యువ సేన సభ్యులు తూడి లచ్చన్న కు తెలుపగ వారి కుటుంబ న్ని పరామర్శించి,మీ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.పది వేల రూపాయలు ఆర్థిక సహాయం న్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.గ్రామ సర్పంచ్ చిందాంఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ రజిత రమేష్,టి ఎల్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

వార్డు సభలలో పలు అంశాలపై చర్చించాలి

-కలెక్టర్ కె. హరిత

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 3, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో జూన్ 4, 6, 8, 10 తేదీలలో నిర్వహించే గ్రామ, వార్డు సభలలో పలు కీలక అంశాలపై చర్చించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి అన్ని మండలాల అధికారులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఈ సభలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. తాగునీటి సరఫరా,నాణ్యత, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయాలని, క్లోరినేషన్ ప్రక్రియ నిరంతరం జరిగేలా చూడాలని సూచించారు గ్రామాల్లో, మున్సిపల్ వార్డులలో వీధులు, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రేయింగ్ చర్యలు చేపట్టాలని, మురికి కాలువల పూడికతీత పనులు వేగవంతం చేయాలన్నారు. వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున



రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాల అమ్మకాలపై కఠినంగా వ్యవహరించాలని, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఓటరు నమోదు ప్రక్రియ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం బూత్ లెవెల్ అధికారులు ఓటరు నమోదు, సవరణల ప్రక్రియను వేగవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా గ్రామ సభలలో అవగాహన కల్పించాన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, జెడ్పీ సీఈఓ, డీఆర్డీఓ, డీపీఓ, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ, వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, జూన్ 3, ప్రభాతవార్త



రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలంలోని ఓం రైస్ మిల్, బెజ్జాల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, అన్నపూర్ణ రైస్ మిల్, కిష్టాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, సుముఖ గోదాం లను మండల తహసిల్దార్ వనజా రెడ్డి తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం దాదాపు 1 లక్ష 60 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు. హమాలీల సమస్యను అధిగమించేందుకు స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెద్దపల్లి, కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలుగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసారి ధాన్యం తరలించేందుకు ట్రాక్టర్లను సైతం వినియోగించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని, నిర్దేశిత సి.ఎం.ఆర్. లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల నాయకుడు కొమోరెడ్డి రాములు

-టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ప్రజా రాజకీయాల్లో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహానీయుడు, సుప్రీం కోర్టు న్యాయవాది, మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు అని టీ బీసీ జేఏ సీ రాష్ట్ర అధ్యక్షులు, మున్నూరు కాపు రాష్ట్ర సెక్రెటరీ జెనరల్, సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ కొనియాడారు. బుధవారం మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో కొమిరెడ్డి రాములు జయంతి వేడుకలను కుటుంబ సభ్యులు కొమిరెడ్డి కరం చంద్, కోమిరెడ్డి విజయ్ ఆజాద్, కపిల్, తమ్ముడు కొమి రెడ్డి రామ్ చందర్ లు నిర్వహించారు. మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో టీ బీసీ జేఏ సీ, మున్నూరు కాపు, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్ల, సంఘాల ప్రతినిధులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పాల్గొని కొమి రెడ్డి రాములు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి ఉద్యమ రాష్ట్ర అధ్యక్షులు గా, నన్ను జగిత్యాల డివిజన్ అధ్యక్షులు గా నిమమించగా ఉమ్మడి జిల్లా కలెక్టరేట్ పై జెండా ఎత్తగా పోలీస్ లాఠీ దెబ్బలు తిని 20 రోజుల పాటు అస్పత్రి పాలయ్యి కేసులు ఎదుర్కొన్న సంఘటనలు గుర్తు చేశారు. కొమి రెడ్డి రాములు, కొమి రెడ్డి జ్యోతక్క విగ్రహాలను మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో ముఖ్య కూడలిలో పెట్టించాలని మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ ను కోరారు. టీ బీసీ జేఏ సీ జిల్లా అధ్యక్షులు లక్ష్మ ణ్, సీనియర్ సిటిజెన్స్ మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, కార్యదర్శి సొదాల కమలాకర్, ఉపాధ్యక్షులు ఎం. స్వామి,జిల్లా ఉపాధ్యక్షులు ఎం. డి. యాకుబ్,మున్నూరు కాపు సంఘము జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ, నాయకులు పుప్పాల కిషోర్ కుమార్,పుప్పాల నర్సింగారావు,గంగము జలజ పాల్గొన్నారు.

ఘనంగా బీరయ్య పట్నాలు

హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ తక్కలపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బీరయ్య పట్నాల కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తక్కలపల్లి గ్రామానికి పల్లె దవాఖానను మంజూరు చేయించినట్లు వెల్లడించారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా గతంలోనే బీరయ్య ఆలయ పరిసరాల్లో నీటి ఎద్దడిని నివారించేందుకు 2 లక్షల వ్యయంతో పైప్‌లైన్ పనులను పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధికి 50 వేల ఆర్థిక సహాయం అందించిన దాతలను,అలాగే ఆలయ నిర్మాణం కోసం ఐదు గుంటల భూమిని విరాళంగా ఇచ్చిన దాతలను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు.ఈ క్రమంలో కురుమ సంఘ సభ్యులు ఆలయ ఆవరణలో బోర్వెల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు.వారి విజ్ఞప్తిపై స్పందించిన డాక్టర్ సంజయ్ కుమార్,సానుకూలంగా స్పందించి తక్షణమే బోర్వెల్ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చొరవను గ్రామస్తులు, కురుమ సంఘ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్,ఉప సర్పంచ్,ఏఎంసీ చైర్మన్, వివిధ పార్టీల నాయకులు,కురుమ సంఘ ప్రతినిధులు,గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో కుల బాంధవులు పాల్గొన్నారు.



ఓదెలలో ప్రీ ప్రైమరీ పోస్టులకు దరఖాస్తులు

-ఎంఈఓ రమేష్

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఎంఈఓ వై. రమేష్ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు ప్రారంభమవుతాయని ఈ పాఠశాలల్లో తాత్కాలికంగా 10 నెలల గౌరవ వేతనంతో ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్ అలాగే ఆయాల నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ అర్హత, ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణత అవసరమని తెలిపారు స్థానిక హాబిటేషన్, గ్రామపంచాయతీ, మండల, జిల్లా అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు వయో సడలింపు వర్తిస్తుందని ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో కలిసి జూన్ 9లోగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తులు అందజేయాలని అన్నారు.

మహిళల భద్రతే లక్ష్యం

-భూపతిపూర్‌లో షీటీమ్ అవగాహన సదస్సు

సుల్తానాబాద్-ప్రభాతవార్త:



మహిళల భద్రత, బాలల సంరక్షణ, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలో 100 రోజుల ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు.రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ మహిళలపై వేధింపులు, ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్‌ల మోసాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై వివరించారు.మహిళల రక్షణ కోసం బస్టాండ్లు, ప్రధాన కూడళ్లు, విద్యాసంస్థల వద్ద షీ టీమ్ నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా 6303923700 నంబర్‌కు సమాచారం అందించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో 100/112 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆసియా బేగం, ఫీల్డ్ ఆఫీసర్ లక్షి మ్మ, షీ టీమ్ సభ్యులు సురేష్, మోనిక తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బీరన్న పట్నాల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో బుధవారం బీరన్న పట్నాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ జూలపల్లి మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో,పాడిపంటలతో బీరన్న కృపాకటాక్షాలు ఉండాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,ఉప సర్పంచ్ జెకె యాదవ్,బొజ్జ శ్రీనివాస్,పెసరుస్వామి, సంతోష్,గోపాలకృష్ణ,దాడి మనోహర్,బోట్ల వెంకటేష్,కురుమ సంఘం నాయకులు,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల నాయకుడు కొమోరెడ్డి రాములు

టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హర్మి అశోక్ కుమార్

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త : ప్రజా రాజకీయాల్లో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు, సుప్రీం కోర్టు న్యాయవాది, మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు అని టీ బీసీ జేఏ సీ రాష్ట్ర అధ్యక్షులు, మున్నూరు కాపు రాష్ట్ర సెక్రెటరీ జెనరల్, సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ కొనియాడారు. బుధవారం మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో కొమిరెడ్డి రాములు జయంతి వేడుకలను కుటుంబ సభ్యులు కొమిరెడ్డి కరం చంద్, కోమిరెడ్డి విజయ్ ఆజాద్, కపిల్, తమ్ముడు కొమి రెడ్డి రామ్ చందర్ లు నిర్వహించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో టీ బీసీ జేఏ సీ, మున్నూరు కాపు, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్ల, సంఘాల ప్రతినిధులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పాల్గొని కొమి రెడ్డి రాములు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి ఉద్యమ రాష్ట్ర అధ్యక్షులు గా, నన్ను జగిత్యాల డివిజన్ అధ్యక్షులు గా నిమమించగా ఉమ్మడి జిల్లా కలెక్టరేట్ పై జెండా ఎత్తగా పోలీస్ లాఠీ దెబ్బలు తిని 20 రోజుల పాటు అస్పత్రి పాలయ్యి కేసులు ఎదుర్కొన్న



సంఘటనలు గుర్తు చేశారు. కొమి రెడ్డి రాములు, కొమి రెడ్డి జ్యోతక్క విగ్రహాలను మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో ముఖ్య కూడలి లో పెట్టించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను కోరారు. టీ బీసీ జేఏ సీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, సీనియర్ సిటిజెన్స్ మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, కార్యదర్శి సొడాల కమలాకర్, ఉపాధ్యక్షులు ఎం. స్వామి,జిల్లా ఉపాధ్యక్షులు ఎం. డి. యాకుబ్,మున్నూరు కాపు సంఘము జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ, నాయకులు పుప్పాల కిషోర్ కుమార్, పుప్పాల నర్సింగారావు,గంగము జలజ,తదితరులు పాల్గొన్నారు.

కొమిరెడ్డి రాములు సేవలు మరువలేనివి

ఘనంగా మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతి వేడుకలు.
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.







మెట్‌పల్లి,ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు కాంగ్రెస్ పార్టీకి, నియోజకవర్గ అభివృద్ధి కి చేసిన సేవలు మరువలేనివి అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.పట్టణ శివారు విదిత్ రెడ్డి గార్డెన్ లో మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి రాములు జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించగా.. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా రాములు చిత్ర పటానికి పూలమాలతో నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..దివంగత మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా కోరుట్ల, మెట్ పల్లి ప్రాంత ప్రజలకు అందించిన సేవలు ఎనలేనివి అని పేర్కొన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ..

కొమిరెడ్డి రాములు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా సేవలు చేసారని అన్నారు.అలాగే పట్టణంలో రాములు కుటుంబికులు సూచించిన చోట కొమిరెడ్డి రాములు,జ్యోతక్క విగ్రహాల ఏర్పాటుకు ప్రభుత్వం తరఫున సహకరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వచ్చే జయంతి లోపు విగ్రహాల ఏర్పాటు ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేస్తామని, ఈవిషయం స్థానిక ఎమ్మెల్యే సంజయ్ తో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ నర్సింగరావు లకు సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్య, కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి కరం,కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తో పాటు కోరుట్ల నియోజకవర్గం లోని కాంగ్రెస్ నాయకులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జూన్ 4, 6, 8, 10 తేదీలలో వార్డ్ సభలు నిర్వహణ

కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;జమ్మికుంట మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వార్డ్ సభలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి తెలిపారు.వార్డ్ సభల షెడ్యూల్ జూన్ 4: వార్డ్ నంబర్లు 12, 19, 20, 23, 24, 26 జూన్ 6: వార్డ్ నంబర్లు 1, 4, 6, 10, 28, 29 జూన్ 8: వార్డ్ నంబర్లు 5, 7, 13, 17, 18, 22, 25, 27, 30 జూన్ 10: వార్డ్ నంబర్లు 2, 3, 8, 9, 11, 14, 15, 16, 21 ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఎం. ప్రశాంత్ కుమార్(దిలీప్), కమిషనర్ జి. మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో వార్డ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. వార్డులలో ప్రజలతో సమన్వయం చేసుకుని వార్డ్ సభలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. వార్డ్ సభల్లో చర్చించనున్న ప్రధాన అంశాలు: ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు – 2026 జల్ సంచయ్ – జల్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు డ్రైన్ల పూడికతీత, శుభ్రపరిచే పనులు రుతుపవనాల సన్నద్ధతకు కార్యాచరణ ప్రణాళి కత్రాగునీటి సరఫరా, నిర్వహ ణనీటి నిల్వల నివారణ పారిశుధ్య చర్యలు రోడ్ల నిర్వహ ణవీధి దీపాల ఏర్పాటు, నిర్వహ ణమొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ప్రజా ఫిర్యాదుల పరిష్కారం ఈ సమావేశంలో మేనేజర్ జి. రాజిరెడ్డి, వార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త



మురళీకృష్ణ దేవాలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రత్యేక పూజలు చేసిన చైర్మన్ లింబాద్రి



మెట్ పల్లి కల్చరల్, ప్రభాతవార్త: మెట్‌పల్లి పట్టణంలోని మురళీ కృష్ణ దేవాలయంలో ఆలయ వార్షికోత్స వ వేడుకలు బుధ వారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవా లయంలో ఉత్స వ విగ్రహానికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు నిర్వ హించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేసి ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి, ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. వార్షికోత్స వ వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, భక్తుల రద్దీ నెలకొంది. అన్నదాన కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరి అందులకు చూపు

అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు...



ఇల్లందుకుంట, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా, ఇల్లంతకుంట మండలం, సిరిసేడు గ్రామానికి చెందిన కొక్కుల విజయ (56) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందింది. సామాజిక కార్యకర్తలు రఘొతం రెడ్డి, గరేపల్లి వెంకటేశ్వర్లు సమాచారం మేరకు సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి, డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు నేత్రదానంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్వీ ప్రసాద్ఐ బ్యాంక్ టెక్నీషన్ నరేందర్ సహకారంతో నేత్రాలను సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ కు పంపించారు. మృతి చెందిన కొక్కుల విజయ నేత్ర దానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త కొక్కుల దేవేందర్, కుమారుడు యశ్వంత్, కుటుంబ సభ్యులకు సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటి కేసి శివానందయ్య, ముత్యాల జగదీశ్వర్ , చిదురాల శ్రీనివాస్ , వంగల రమేష్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, లగిశెట్టి చంద్రమోళిలతో పాటు బంధు మిత్రులు అభినందనలు తెలిపారు.

గొర్రెల కాపరుల మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి..

శాలిగౌరారం జూన్ 3 ప్రభాతవార్త నల్గొండ జిల్లా డిండి దగ్గర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కురుమ కులానికి చెందిన గొర్రెల కాపరుల తో పాటు 200 గొర్రెలు మృతి.ఈ సందర్భంగా శాలిగౌరారం మండలానికి చెందిన నల్గొండ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు జమ్మూ రమేష్ మాట్లాడుతూ మృతి చెందిన బాధిత కుటుంబాలకు 200 గొర్రెలకు దాదాపు 15 లక్షల నష్టం వాటిల్లిందని రాష్ట్ర ప్రభుత్వమే ఆ కుటుంబాలకు తక్షణ సహాయం చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలని జిల్లా అటవీ క్షేత్ర అధికారి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవం పురస్కరించుకొని బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పర్యావరణ చట్టాలపై అవగాహన, వన్యప్రాణి సంరక్షణ, అడవుల యొక్క ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అడవులను నరికి వేయడం మూలంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రకృతి సంపద అయిన అడవులను వన్యప్రాణులను రక్షించుకున్నట్లయితే జీవకోటి మనుగడకు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. పెను భూతమైన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలని అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. వన్యప్రాణి సంరక్షణ అడవుల ప్రాముఖ్యతపై క్లుప్తంగా వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా వాటికి



ఎలాంటి హాని తలపెట్టిన చట్టం లోబడి చర్యలు తప్పవని పేర్కొన్నారు. అనంతరం పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, వేములవాడ అటవీ క్షేత్ర అధికారి ఖలీలుద్దీన్, రెండు రేంజ్ ల అటవీ శాఖ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. గంభీరావుపేట గ్రామ పాలకవర్గం, గంభీరావుపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరం జిల్లా కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అధ్యక్షతన ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావు హాజరయ్యారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో శిక్షణ శిబిరాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో ఒక రాజకీయ పార్టీగా మాత్రమే కాకుండా జాతీయ పునర్నిర్మాణానికి అంకితమైన ఉద్యమంగా ఎదిగిందని పేర్కొన్నారు. సిద్ధాంతాలు, విలువలు, క్రమశిక్షణ, సేవా భావం ఆధారంగా పార్టీ కార్యకర్తలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలన్నారు. బిజెపి చరిత్ర, వికాసం, సిద్ధాంతాలపై సమగ్ర అవగాహన ప్రతి కార్యకర్తకు ఉండాలని సూచించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై విశిష్ట స్థానాన్ని సంపాదించిందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు , మాజీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ , జిల్లా ఇన్చార్జి గంగాడి మోహన్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శిలు సిరికొండ శ్రీనివాస్ , కరెడ్ల మధుకర్ , బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్ర మహేష్ , లింగంపల్లి శంకర్ , అల్లాడి రమేష్ , కుమ్మరి శంకర్, బిజెపి రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి చంటి మహేష్, కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్ , దశరథం రెడ్డి జిల్లా పదాధికారులు, వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

సీపీఆర్ తో ప్రాణాన్ని కాపాడిన కోర్టు కానిస్టేబుల్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని కంది కట్కూరు గ్రామానికి చెందిన వెంకటేశం బుధవారం కోర్టు కి హాజరు కాగా ఆకస్మాత్తుగా గుండె నొప్పి రావడముతో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ భాస్కర్ సీ పి ఆర్ చేసి బుధ వారం ప్రాణాన్ని కాపాడారు.కో నరావుపేట పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ అక్కడే విధుల్లో ఉండగా కుప్పకూలిన వెంకటేశంను చూసి సకాలంలో స్పందించి సీపీఆర్ చేశారు.బాధితుడు స్పృహలోకి రావడంతో పాటు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.కానిస్టేబుల్ చాకచక్యంగా వ్యవహరించడంతో వెంకటేశం ప్రాణాలతో బయటపడ్డారు.సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ ను జిల్లా ఎస్ పి తో పాటు నెటిజన్లు అభినందించారు



పోరాటాలు మాకు... పదవులు మీకా!

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి తీరుపై పార్టీ నుండి సస్పెండ్ ఐన నాయకుడు బద్దం ఎల్లారెడ్డి బుధవారం తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు.మ ండలంలో పార్టీని బలోపేతం చేయడం,కార్యకర్తలను కలుపుకొని వెళ్లడం మానేసి కేవలం పదవుల రాజకీయాలకే ఆయన పరిమిత మయ్యారని ఆరోపించారు.మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్న వ్యక్తికి గ్రామ స్థాయిలో పార్టీ పరిస్థితి కూడా తెలియదని విమర్శించారు.గ్రామాల్లో పార్టీ జెండా మోసే కార్యకర్తల పేర్లు తెలుసా అంటూ ప్రశ్నించారు.ఆ ముగ్గురు పార్టీలో ఉంటే సరిపోతుందా అని ఏద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున కూడా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించకపోవడం కాంగ్రెస్ నాయకత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.మండల కేంద్రములో కనీసం పార్టీ కార్యాలయం లేకపోవడం సిగ్గు చేటు అన్నారు.అధికారంలో ఉండి కూడా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించకపోవడం వల్ల ప్రతిపక్ష పార్టీల నాయకులే కాంగ్రెస్ పరిస్థితిని చూసి నవ్వుకుంటున్నారని విమర్శించారు.

జూనియర్ జడ్జి మానసకు ఐఎంఎ వైద్యుల ఘన సన్మానం.

.జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

జూనియర్ సివిల్ జడ్జి బత్తుల మానస ను బుధవారం సీనియర్ నాయకులు తక్కలపల్లి రాజేశ్వర్ రావు, ఐఎంఎ వైద్యులు హుజురాబాద్ లోనీ జూనియర్ సివిల్ జడ్జి మానస నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధి తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు, ఐఎంఎ వైద్యులు డాక్టర్ రామ లింగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నారాయణరెడ్డిలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ స్ఫూర్తి తో మహిళలు ముందుకు పోవాలనీ సూచించారు. డా అంబేద్కర్ భారత రాజ్యాంగంలో మహిళలకు అనేక అంశాలలో చట్ట బద్ధత కల్పించారని అన్నారు. చట్టసభలలో, ఉద్యోగ అవకాశాలలో రాజ్యాంగం లో పొందు పరిచిన అంశాలను వినియోగించుకొని మహిళ లోకం ముందుకు సాగుతుందని అభిప్రాయ పడ్డారు. ఇందుకు జడ్జి గా ఎంపికైన మానస ను ఉదాహరణ గా చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మానసను వారు అభినందించారు. సూపరిండిటెంట్ డా,నారాయణ రెడ్డి, వైద్యులు రామలింగారెడ్డి, డాక్టర్ నాగలింగం, తోగరువిద్యాసాగర్, పిల్లలవైద్యనిపుణులు భాస్కర్, డా,ప్రదీప్ రావు లతో పాటు దంపతులు మనోజ్ ఉమాదేవి ,మురికి అనిత గౌరీశంకర్ ,తూము వెంకట రెడ్డి ముక్కెర కనకయ్య, రావుల దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్.

.జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ వారి పర్యావరణ వారోత్సవాలు బుధవారం హుజూరాబాద్ రేంజ్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత చెట్లు మానవాళి మనుగడకు ఆదరం అని తెలుపుతూ ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో తప్పకుండా మొక్కలు నాటాలి అమ్మ మనకి ప్రాణం పోస్తే చెట్లు జీవనాన్ని ఇస్తున్నాయి. అందరు తప్పకుండా పర్యావరణాన్ని కాపాడి, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లత అటవీ క్షేత్ర అధికారి, ఎండి హమ్మద్ హుస్సేన్ ఎఫ్.ఎస్.వో. జమ్మికుంట పి శ్రీనివాస్ ఎఫ్.ఎస్.వో. హుజూరాబాద్, వి ఉదయ్ కుమార్ ఎఫ్.ఎస్. వో కేశవట్నం, నరేష్ ఎఫ్. బి.ఓ హుజురాబాద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



అంగన్వాడీ చిన్నారులకు కుర్చీల వితరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని జంగంరెడ్డిపల్లె గ్రామములో ఉన్న అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు సుమలత ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ వారు కుర్చీలు,పలకలు,మంచి నీళ్ల బాటిల్లు అందించారు.ట్రస్ట్ అధ్యక్షుడు కీర్తి మహేష్,ఉపాధ్యక్షులు చందు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ పండుగ సునీత చేతుల మీదుగా బుధవారం అందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్,అంగన్వాడీ టీచర్ వర్ష,కార్యదర్శి మధు,వార్డు సభ్యులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదల

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో 6వ తరగతితో పాటు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి సంబంధించిన ఎంపిక జాబితాను బుధవారం విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ జి గంగాధర్ తెలిపారు.6 వ తరగతి కి ఏప్రిల్ 19 న నిర్వహించిన ప్రవేశ పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా రోస్టర్ ప్రకారం 97 మంది ఎంపికైనట్లు వివరించారు.అంతే కాకుండా ఇంటర్ ప్రవేశానికి ఆన్ లైన్ లో వచ్చిన దరఖాస్తుల్లో పదో తరగతి మెరిట్,రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు.ఎంపిక జాబితాను పాఠశాల నోటీస్ బోర్డులో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఎంపికైన విద్యార్థులు ఈ నెల 6వ తేదీ వరకు టీసీ,నిజమైన ధ్రువపత్రం,కుల ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డు,మార్కుల జాబితా,3 ఫోటోలతో పాటు 2 సెట్ల జిరాక్స్ కాపీలతో ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాలని సూచించారు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత బుధవారము ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాల మందులను పరిశీలించి సరియైన మోతాదు, నిర్దేశిత కాలంలో వేస్తున్నారా లేదా అన్న విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 05 సంవత్సరాల పిల్లలకు భవిష్యత్తు లో వ్యాధులు సోకకుండా రక్షించాల్సిన బాధ్యత మనపై ఉంటుందని సిబ్బందికి వివరించారు. టీకా తీసుకున్న తర్వాత స్వల్పంగా జ్వరం రావడం, తీసుకున్న ప్రాంతంలో చర్మం ఎర్రబడడం, వాపు లాంటివి సంభవించవచ్చునని మూడు రోజులలో ఇవి తగ్గిపోతాయని ఎవరు భయపడవలసిన అవసరం లేదన్నారు. సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన సేవలు అందించాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాలు ప్రోగ్రాం అధికారి డాక్టర్ సంపత్ కుమార్, డిప్యూటీ డెమో రాజ్ కుమార్ లతోపాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టల్ భవనాలకు నిధులు కేటాయించండి

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్రంలో 181 హాస్టల్లో అద్దె భవనాల్లో నడుస్తున్నాయని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్లకు పక్కా భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కేంద్ర సామాజిక న్యాయం సాధికారిక మంత్రి వీరేంద్ర నాథ్ ను కోరారు.కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత విభాగం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కేంద్ర మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మూడు ప్రధాన అంశాలను అజెండాగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఆదర్శ గ్రామం, రాష్ట్ర/ జిల్లా స్థాయి ప్రాజెక్టుల సహాయక గ్రాంట్ల విభాగం మరియు హాస్టల్ విభాగం పథకం మార్గదర్శకాల ప్రకారం సెంట్రల్ అప్రైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ కి హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 181 హాస్టల్స్ అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులకు ఎంతో ఉపయోగం గా ఉండే హాస్టల్స్ అద్దె భవనాలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని తెలంగాణ లోని అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న హాస్టల్స్ కు పక్కా భవనాలు నిర్మించడానికి నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు.

పదిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి మంచి మార్కులు సాధించిన జగిత్యాల పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బొల్లి మనస్వి, రాయిళ్ల కృతిక, సింగారపు ప్రసన్నలు, పాఠశాల యాజమాన్యం మరియు గాంధీనగర్ నాయకులతో కలిసి నేడు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను అభినందించి,వారి భవిష్యత్ విద్యాభ్యాసంలో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.అలాగే పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరత, ముఖ్యంగా అదనపు తరగతి గదులు మరియు మరుగుదొడ్ల సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణపై అవగాహన చిన్నారులకు పోషకాహారం పంపిణీ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి సెక్టర్ తారకరామా నగర్ అంగన్ వాడీ కేంద్రాలలో మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టిహెచ్ఆర్ పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా ముగిసింది.ఈ కార్యక్రమానికి సిడిపిఓ జయప్రద ముఖ్య అతిథిగా హాజరై,ఏడు నెలల నుండి మూడేళ్ల లోపు పిల్లలకు బాలామృతం,గుడ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాలామృతంలోని పోషక విలువలపై తల్లులకు అవగాహన కల్పించారు.చిన్నారులకు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తినిపించాలని, తద్వారా వారి ఎదుగుదల బాగుంటుందని సూచించారు.గర్భిణీలు,బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,పోషకాహారంతో పాటు ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి భోజనం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత,నడకతో శారీరక వ్యాయామం లభిస్తాయని పేర్కొన్నారు. ప్రీస్కూల్ విద్య పూర్తి చేసుకుని పాఠశాలలకు వెళ్తున్న చిన్నారులకు ఆమె చేతుల మీదుగా విద్యారంభ సర్టిఫికేట్లను అందజేశారు.ప్రతి నెలా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల బరువు, ఎత్తులను నమోదు చేయించి,వారి పోషణ స్థితిని పర్యవేక్షి చాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లావణ్య, అంగన్‌వాడీ టీచర్లు వనిత,రజిత, వసంత,ఆయా మోనికలతో పాటు గ్రామస్తులు గర్భిణీలు,బాలింతలు,తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.

యువత మానవత్వం..ప్రమాదంలో మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం..

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం చిత్రవేణి గూడెం గ్రామంలో ఇటీవల జరిగిన ప్రమాదంలో చిక్రమ్ సాగర్ అనే వ్యక్తి అకాల మరణం చెందగా అతని కుటుంబానికి అండగా నిలబడడం కోసం,విపత్కర పరిస్థితుల్లో ఉన్న ఒక కుటుంబానికి మేమున్నామంటూ ముందుకు వచ్చి, తమ ఉదారతను చాటుకున్నారు తాళ్ల ధర్మారం గ్రామ యువత. ఈ ప్రమాదంతో ఆ కుటుంబం ఒక్కసారిగా పెద్ద దిక్కును కోల్పోయి తీవ్ర శోకసముద్రంలో మునిగిపోయింది.చిత్రవేణి గూడెంలో జరిగిన ఈ విషాద సంఘటనపై తాళ్ల ధర్మారం గ్రామ యువత స్పందించిన తీరు ప్రతి ఒక్కరినీ కదిలించింది. సాగర్ కుటుంబం ఉన్న దీనస్థితిని చూసి చలించిపోయిన తాళ్ల ధర్మారం గ్రామ యువకులు, తమ వంతుగా పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చారు. గ్రామ యువత అంతా ఒక్కటై చందాలు సేకరించి, రూ. 23,200 (ఇరవై మూడు వేల రెండు వందల రూపాయల) నగదును గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఆపదలో ఉన్న పొరుగు గ్రామానికి చెందిన కుటుంబాన్ని ఆదుకోవడానికి తాళ్ల ధర్మారం యువత చూపిన చొరవ, వారిలోని సేవా భావానికి మరియు మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా తాళ్ల ధర్మారం గ్రామ ప్రతినిధులు మరియు పెద్దలు మాట్లాడుతూ.. ప్రమాద వశాత్తు ప్రాణాలు కోల్పోయిన సాగర్ కుటుంబాన్ని ఆదుకోవడానికి తమ గ్రామ యువత ఇంత పెద్ద ఎత్తున స్పందించడం అభినందనీయమన్నారు. ఈ విరాళాల సేకరణలో మరియు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో పాల్గొని, మానవత్వాన్ని చాటుకున్న తాళ్ల ధర్మారం గ్రామ యువతీ యువకులకు, దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల ధర్మారం గ్రామ యువకులు, ముఖ్య నాయకులు మరియు చిత్రవేణి గూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

పీఎం శ్రీ బీర్పూర్ పాఠశాలలో 'బడిబాట' కరపత్రాల ఆవిష్కరణ

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని పీ.ఎం.శ్రీ ప్రాథమిక పాఠశాల లో బుధవారం బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే లక్ష్యంతో ముద్రించిన 800 ప్రచార కరపత్రాలను (పాంప్లెట్స్) గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్, మండల విద్యాధికారి సిరూప నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎలమట్ల హరీష్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య అందుతుందని తెలిపారు. ఈ ఏడాది పాఠశాల నుండి 8 మంది విద్యార్థులు గురుకులాలకు ఎంపిక కావడం విశేషమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులతో పాటు.. ఉచితంగా యూనిఫామ్స్, బుక్స్, డిజిటల్ బోధన, ఉదయం అల్పాహారం, రాగిజావ మరియు మధ్యాహ్న భోజన వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ఉండాలంటే పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఎంఈఓ నాగభూషణం కోరారు. బడిబాట విజయవంతానికి ప్రజాప్రతినిధులు, యువత సహకరించాలని హెచ్.ఎమ్ జూపాక సుదర్శన్ కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జితేందర్ గౌడ్, కాంప్లెక్స్ హెచ్.ఎమ్ శ్రీనివాస్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీలత, ఉపాధ్యాయులు రమాదేవి, నాగరాణి, స్వరూప, మోనిక మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పూసల సంఘ భవన స్థలం ఏర్పాటుకు కృషి చేస్తా:ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా పూసల సంఘం సభ్యులు క్యాంప్ ఆఫీసులో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా మరియు పట్టణంలో మా పూసల సంఘ భవనానికి స్థలం కేటాయించాలని సంఘ సభ్యులు వినతిపత్రం అందజేయగా స్థలం ఏర్పాటు విషయంలో కృషి చేస్తానని సానుకూలంగా స్పందించిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.వెంట. జిల్లా అధ్యక్షులు పన్నీర్ సతీష్, అధ్యక్షులు ముద్రకొల్ల శ్యామ్, ప్రధాన కార్యదర్శి మద్దినేని మురళి, కోశాధికారి మర్రి రాము, పూసల సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం తులసీనగర్‌కు చెందిన కుస్తాల రాజేష్ భార్య కుస్తాల జీవిత అనారోగ్యంతో మరణించగా వారి మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జగి త్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వెంట కౌన్సిలర్ జుంబర్తి గంగలక్ష్మ రాజు కుమార్, నోముల శేఖర్ ఉన్నారు.

విద్యారంభానికి అక్షరాభ్యసమే తొలి అడుగు

-ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



పిల్లల విద్యారంభానికి అక్షరాభ్యసమే తొలి మెట్టు అని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలచేత అక్షరాలు దిద్దించి వారిని ఆశీర్వదించారు. అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లల జీవితంలో అక్షరాభ్యసమే కీలకమన్నారు.ప్రతి చిన్నారి భవిష్యత్తుకు అక్షరాభ్యసమే బలమైన పునాది అని అన్నారు. చిన్నారులు చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకోవాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. అందులో భాగంగానే నూతన భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. పిల్లలకు మెరుగైన వసతులు, సురక్షితమైన వాతావరణంలో విద్యా, పోషకాహార సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమాధికారి ఎం.సరస్వతి, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

78 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తిమ్మాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 78మందికి సీఎంఆర్ఎఫ్ కింద మొత్తం రూ.26.23 లక్షలు మంజూరు కాగా, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సాయం అందిస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందన్నారు. లబ్ధిదారులు అందుకున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు,అసోద శ్రీనివాస్,పెరుక శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి,తిరుపతిరెడ్డి, తమ్మనవేణి రాములు యాదవ్, ఎలుక రాజు, సోముల అనిల్, గుంటి మల్లేశం,సుంకె నరేందర్, మాచర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సుందరగిరిలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

చిగురుమామిడి, ప్రభాత వార్త:



ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామ రైతు వేదికలో బుధవారం రోజున గ్రామసభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఉన్నత పాఠశాల, రెండు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలకు పంపించి, ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం గ్రామ సర్పంచ్ జంగ శిరీష మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, పరిశుభ్రమైన వాతావరణం, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వి పావని బడిబాట ప్రతిజ్ఞను చేపింపజేసి, గ్రామంలోని బాలబాలికలను పాఠశాలలో చేర్పించే దిశగా కృషి చేయాలని అందరినీ కోరారు.కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు గోనె శివరాం, గంప చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యా కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 96 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి

-3 రోజుల్లో ముగియనున్న కొనుగోళ్ల ప్రక్రియ : కలెక్టర్

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:


జిల్లాలోని 317 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్మకానికి తీసుకొచ్చిన వరి ధాన్యం సేకరణ ప్రక్రియ 96శాతం పూర్తయిందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.ఈ యాసంగికి సంబంధించి 317 కొనుగోలు కేంద్రాల్లో 3,32,098 మెట్రిక్ టన్నుల ధాన్యం అమ్మకానికి రాగా 3,18,959 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని పేర్కొన్నారు.అందుకు సంబంధించి రైతులకు రూ.628 కోట్లు చెల్లించినట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తవడంతో 236 కేంద్రాలను అధికారులు మూసివేశారని, ఈనెల 6లోగా మిగిలిన 81 కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. మొత్తంగా మరో మూడు రోజుల్లో యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నూరు శాతం పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల్లో, మానకొండూర్ నియోజకవర్గంలోని మానకొండూర్, శంకరపట్నం మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నూరు శాతం పూర్తి కావడంతో అన్ని కొనుగోలు కేంద్రాలను మూసి వేసినట్లు వివరించారు. చొప్పదండి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కొనుగోలు ప్రక్రియ 3 రోజుల్లో ముగియనుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం నుండి 3,16,926 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించామని, 95శాతం తరలింపు ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కేవలం 13,139 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉందని, ఈ ప్రక్రియ మరో మూడు రోజుల్లో పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు.

వైద్యులపై దాడులను నియంత్రించాలి

-హాస్పిటల్ యాక్షన్ ఫోర్స్ నిరసన

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త: ఆసుపత్రులలో వైద్యులపై, సిబ్బందిపై జరుగుతున్న దాడులను నియంత్రించాలని హాస్పిటల్ యాక్షన్ ఫోర్స్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డా.మహేష్ రెడ్డి, డా.సురేష్ కుమార్ లు ప్రభుత్వాన్ని కోరారు. వైద్యులపై దాడులకు వ్యతిరేకంగా బుధవారం తెలంగాణ చౌరస్తాలో నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ దాడులు చేపడుతున్న దుండగులపై అధికార యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. వైద్యులు వైద్య సిబ్బంది రక్షణకై కఠిన చట్టాలను అమలు చేయాలని కోరారు. ప్రజల అనారోగ్య పరిస్థితులలో అత్యవసర సేవలు అందిస్తున్న వైద్య రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు వెంకటేశ్వర్లు, శ్రావణ్ కుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త



ఎల్లమ్మ తల్లి ప్రజలను చల్లంగా చూడు..

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్, ప్రభాతవార్త:



రేణుక ఎల్లమ్మ తల్లి చూపు ప్రజలపై ఉండాలని, ఆయురారోగ్యాలతో జీవించేలా చూడు తల్లి అంటూ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వేడుకున్నారు. బుధవారం మానకొండూర్ మండలం మద్దికుంట గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌడ కులస్తులు ఇంటింటా బోనాలు చేపట్టి డప్పు చప్పులతో ర్యాలీగా బయలుదేరి దేవాలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, డాక్టర్ సెల్ అడ్వైజర్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని, ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఎల్లమ్మ తల్లి చల్లని చూపు, కరుణ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు బోనాల పండుగ పత్రిక అని పేర్కొంటూ, ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యత పెంపొందిస్తాయని అన్నారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్, గ్రామ గౌడ సంఘం, కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి, సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఓదెలు యాదవ్, నాయకులు తాళ్ల పెళ్లి సంపత్ గౌడ్, బుర్ర శ్రీకాంత్ గౌడ్, అచ్యుత్ గౌడ్, కే.శ్రీనివాస్ గౌడ్, దూలం దేవేంద్ర, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, తోట శ్రీనివాస్, నాగిశెట్టి రాజయ్య, సహదేవ్, సాయిరి దేవయ్య, వరహాల చారి,రామిడి తిరుపతి, కాని గంటి రమేష్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు కెక్కర్ల వెంకటేశం, ఉపాధ్యక్షులు గోపగాని నరేందర్ గౌడ్, తిరుపతి గౌడ్, నవీన్ గౌడ్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం చిత్రపటానికి పాలాభిషేకం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



శాతవాహన యూనివర్శిటీ విద్యార్థులు, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసినట్లు ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు.గత వారం రోజులుగా తెలంగాణ రాష్ట్ర విభజన,అస్థిత్వంపై జరుగుతున్న దాడిని కేవలం ఒకరిద్దరూ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మాట్లాడటం బాధాకరమని విద్యార్థులు తెలిపారు.అందులో పొన్నం ప్రభాకర్ మొదటి నుండి ఘాటుగా బదులు ఇస్తుండటం సంతోషమని చెప్పారు. అందుకే పొన్నం చిత్రపటానికి పాలాభిషేకం చేశామని తెలియజేశారు. మంగళవారం హైదరాబాద్ లో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడిన తీరును తెలంగాణ పుట్టుకనుఅవమానపరచడం, విమర్శించడాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలోకరికే మహేష్,వరుణ్ శివాజీ,అశోక్,ప్రవీణ్ ,లక్ష్మణ్, శ్రీధర్, మహేశ్వరి, లక్ష్మీ, ప్రేమ్, వంశీ,తదితరులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

-- రొంటాల సుహాసిని మనోజ్ రావు

జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త: మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రొంటాల సుహాసిని మనోజ్ రావు సిబ్బందికి సూచించారు. హుజురాబాద్ పట్టణ పరిధిలోని మున్సిపల్ నర్సరీలను బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు, మున్సిపల్ కమిషనర్ బి. కిషన్ లు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని కేసీ క్యాంప్, ఇప్పల నర్సింగాపూర్ పరిధిలో ఉన్న మున్సిపల్ నర్సరీలను వారు ఆకస్మికంగా సందర్శించి, అక్కడ పెరుగుతున్న మొక్కల పరిస్థితిని, నర్సరీల నిర్వహణను నిశితంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు మాట్లాడుతూ... పట్టణాన్ని పచ్చదనంతో నింపడమే ధ్యేయంగా మున్సిపాలిటీ పని చేస్తోందని తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, నాటడానికి సిద్ధంగా ఉన్న వివిధ రకాల పూల, నీడ నిచ్చే, పండ్ల మొక్కలను జాగ్రత్తగా సంరక్షించాలని సిబ్బందికి సూచించారు. నర్సరీల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. మున్సిపల్



కమిషనర్ బి. కిషన్ మాట్లాడుతూ.... నర్సరీలలోని మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించాలని, ఎండ తీవ్రతకు మొక్కలు ఎండిపోకుండా అవసరమైన గ్రీన్ నెట్స్ (గ్రీన్ షేడ్స్) ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ వినయ్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, నర్సరీల పర్యవేక్షకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:



సిద్దిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట స్థానిక గాంధీ చౌరస్తాలో బుధవారం బీఆర్ఎస్ శ్రేణులు, హరీష్ రావు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సంబరాల్లో జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్లు తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, పొడేటి రామస్వామి, కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం స్థానిక శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజలకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బొద్దుల రవీందర్, జుగురు సదానందం, గాజుల భాస్కర్, పాతకాల రమేష్, అలాగే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భోగం వెంకటేశ్, మద్ది సంపత్, రామడుగు రవీందర్, మైస రవి, సదానందం పాల్గొన్నారు. వార్డు అధ్యక్షులు గూట్ల మల్లికార్జున్, పరిమళ మాణిక్యం, పొనగంటి సందీప్‌లతో పాటు హరీష్ రావు అభిమానులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై సర్పంచ్ సర్జికల్ స్ట్రైక్

కమలాపూర్‌లో రాత్రివేళ మెరుపు దాడి,

మురికి కాలువలో పారబోసిన మద్యం

తీర్మానం తుంగలో తొక్కితే తాట తీస్తాం

సర్పంచ్ పబ్బు సతీష్.





కమలాపూర్: ప్రభాత వార్త. గ్రామ పంచాయతీ తీర్మానాన్ని కాలరాస్తూ, యువత భవిష్యత్తును చీకట్లోకి నెడుతున్న బెల్ట్ షాపులపై కమలాపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ పబ్బు సతీష్ నేరుగా సమరం ప్రకటించారు. గ్రామంలో బెల్ట్ షాపులు నడిపితే పదివేల రూపాయల జరిమానా విధిస్తామని పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించినా, కొందరు అత్యాశపరులు దొంగ చాటుగా మద్యం అమ్ముతూ పేద కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారనే పక్కా సమాచారంతో మంగళవారం రాత్రి సర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామ యువతతో కలిసి ఆకస్మిక దాడులు చేశారు. దాడుల్లో పట్టుబడిన బెల్ట్ షాపుల్లోని మద్యం సీసాలను స్వయంగా రోడ్డుపై పగలగొట్టి, మద్యాన్ని కాలువలో పారబోశారు.ఆదృశ్యం చూసిన గ్రామస్తులు"ఇది కదా నాయకుడు అంటే" అంటూ హర్షం వ్యక్తం చేశారు.ఒక్కో బాటిల్ పగిలినప్పుడు అది ఒక కుటుంబానికి పట్టిన శని వదిలినట్టేనని గ్రామస్తులు సంబరపడ్డారు. ఒకప్పుడు సాయంత్రం అయితే చాలు వీధి చివర క్యూ కట్టిన మందుబాబులు, నేడు సర్పంచ్ తెగువ చూసి తోక ముడిచారు. నేడు సర్పంచ్ సాహసంతో మళ్లీ పిల్లల కేరింతలతో నిండాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు."ఊరిని ఉద్ధరించే నాయకుడు ఇలాగే ఉండాలి" అంటూ మహిళలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ తీవ్రంగా హెచ్చరిస్తూ, "గ్రామ పంచాయతీ తీర్మానం అంటే కాగితం ముక్క కాదు, అది ఊరి ప్రజల తీర్పు. దాన్ని ధిక్కరించి బెల్ట్ షాపు నడిపితే పదివేల జరిమానా తప్పదు. ఇకపై వినకపోతే అలాంటి వారి ఇళ్లకు గ్రామపంచాయతీ నుంచి ఒక్క సేవ కూడా అందదు. నీళ్లు కావాలన్నా, చెత్త ఎత్తాలన్నా పంచాయతీ గుమ్మం తొక్కనివ్వం" అని తేల్చిచెప్పారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. హరీష్ రావు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, సుఖ సంతోషాలతో 100 ఏళ్ళు జీవించాలని, పార్టీ బలోపేతంలో ఆయన కృషి గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు కేసిరెడ్డి లావణ్య, వద్దినేని రవీందర్ రావు, బండ సింధుజ, నాయకులు కొయ్యడ కమలాకర్ గౌడ్, కోయిడ శ్రీదేవి, శ్రావణ్ రావు, టి. హరి ప్రసాద్, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా నేత్రదాత రావికంటి రాజయ్య సంస్మరణ సభ

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో బుధవారం నేత్రదాత రావికంటి రాజయ్య (80)సంస్మరణ సభ కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్ లోనీ వారి నివాసంలో సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేత్ర దాతకు నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులందరికి సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.రావికంటి రాజ య్య24526 రోజు వృద్ధాప్యం కారణం వల్ల మరణించగా వారి నేత్రాలను దానం చేసి ఇద్దరి అందులకు చూపును ప్రసాదించారు.ఈ సందర్భంగా సంస్మరణ సభకు వచ్చిన బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు అధ్యక్షులు మచ్చగిరి నరహరి, డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు.ముస్త్యాల జగదీశ్వర్, చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్,వంగల రమేష్, మద్దెర్ల సారంగపాణి,యోగా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వరద నీటితో ఇబ్బంది లేకుండ ముందస్తు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్..



జమ్మికుంట హుజూరాబాద్, ప్రభాతవార్త: జమ్మికుంట పట్టణ పరిధిలోని పలు వార్డులలో వర్షకాలంలో వరద నీటివల్ల సమస్యల దృశ్య కాలువలు తీయడం కోసం జెసిబి సహాయంతో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) బుధవారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షకాలంలో అధిక వర్షాలు కురవడం వల్ల జమ్మికుంట పట్టణ పరిధిలోని ధర్మారం,కొత్తపల్లిలో గృహవాసులకు మరియు వ్యవసాయ రైతులకు ఇబ్బందుల దృశ్య ప్రైవేటు జెసిబి లీజు తీసుకొని ధర్మారంలో పనులు ప్రారంభించారు. పాలకవర్గం ఏర్పడి మూడునెలల కాలం పూర్తయింది ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక సమావేశమైన మా పాలకవర్గం అనునిత్యం పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పోలు దివ్య భిక్షపతి, పాపిరెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

సంస్థల్లో భద్రతా ప్రమాణాలు పటిష్టంగా ఉండాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హెచ్ పి సి ఎల్ లో భద్రతా ఏర్పాట్ల పరిశీలన

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



సంస్థల్లో భద్రతా ప్రమాణాలు పటిష్టంగా ఉండాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గురువారం అంతర్గాం మండలంలోని కుందనపల్లి వద్ద ఉన్న హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ పి సి ఎల్)ను ఆయన సందర్శించి సంస్థలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా చర్యలు, సెక్యూరిటీ వ్యవస్థ, సిబ్బంది విధుల నిర్వహణ, సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన జాగ్రత్తలు, మాక్ డ్రిల్స్ నిర్వహణ తదితర అంశాలపై మేనేజర్ మనీష్‌ను అడిగి తెలుసుకున్నారు. సంస్థ పరిధిలో భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పటిష్టంగా అమలు చేయాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. సంస్థకు సంబంధించిన వాహనాల డ్రైవర్లు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగంగా వాహనాలు నడపకుండా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అనుసరించాలని చెప్పారు. సంస్థలో ఎదురవుతున్న సమస్యలు, భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న ఆయన పరిశ్రమల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదాల నివారణకు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

డయల్ 100 కాల్స్ కు తక్షణమే స్పందించాలి

అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్

బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ల సిబ్బందితో సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



డయల్ 100 కాల్స్ కు తక్షణమే స్పందించాలి అని అడిషనల్ డీసీపీ కె. శ్రీనివాస్ అన్నారు. బుధవారం రామగుండం కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో కమిషనరేట్ పరిధిలోని ఎస్ హెచ్ ఓలు, బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ల సిబ్బంది ప్రస్తుతం నిర్వహిస్తున్న విధుల తీరుతెన్నులపై అధికారులు వివరించారు. ఫిర్యాదుదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై అధికారులు, సిబ్బంది వేగంగా స్పందించాలని, నేరాల నియంత్రణలో బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ల సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని చెప్పారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందిస్తూ, నేరస్తుల్లో భయాన్ని కలిగించేలా బ్లూ కోల్ట్స్ సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు. తమ పరిధిలోని ప్రాంతాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ఫిర్యాదులు అందిన వెంటనే నిర్దేశిత సమయంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డయల్ 100 కాల్స్ పై స్పందించాలని ఆదేశించారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ల సిబ్బంది కేవలం పెట్రోలింగ్ విధులకే పరిమితం కాకుండా, పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతలకు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ కేడీలు, రౌడీ షీటర్లను నిరంతరం తనిఖీ చేయాలని, కొన్ని సందర్భాల్లో సమయస్ఫూర్తితో విధులు నిర్వహించాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, సున్నితంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ల వర్టికల్ ఇన్ చార్జి ఇన్ స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సీసీఆర్బీ ఇన్ స్పెక్టర్లు అనిల్ కుమార్, బాబురావు, బ్లూకోల్ట్స్, పెట్రో కార్ల సిబ్బంది పాల్గొన్నారు.

డిపెండెంట్లకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలి

ఆర్జీ1 జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికుల డిపెండెంట్లకు పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ నియామక పత్రాలను వెంటనే అందజేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్జీ1 జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం యాజమాన్యానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, కారుణ్య నియామకాల ప్రక్రియలో అనర్హులుగా ప్రకటించిన కార్మికులకు చెందిన 400 మందికి పైగా డిపెండెంట్లు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. రెండేళ్లుగా నియామక పత్రాలు జారీ కాకపోవడంతో అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. డిపెండెంట్లకు ఉద్యోగాలు కల్పించడంలో సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం సమంజసం కాదని విమర్శించారు. వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గౌతం గోవర్ధన్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఏ. గౌస్‌తో పాటు పలువురు నాయకులు, మహిళా డిపెండెంట్లు పాల్గొన్నారు. ఆర్జీ1 ప్రాంతానికి చెందిన డిపెండెంట్లు కూడా ధర్నాలో భాగస్వామ్యమయ్యారు.

పెద్దపల్లి వార్త

పరిశుభ్రత అందరి బాధ్యత స్వచ్ఛ గావ్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ నూర ప్రభుదాసు ఆధ్వర్యంలో స్వచ్ఛ గావ్ సురక్షిత జలవాయు ప్రచార కార్యక్రమం 2026 అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభుదాస్ మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు 2016 (ఎస్. డబ్ల్యూ. ఎం 2016) ల అంశంపై సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఘన వ్యర్థాలు సరైన నిర్వహణ,పరిశుభ్రత పరిరక్షణ,పర్యావరణ సంరక్షణ ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించిన అంశాలపై వివరించారు.పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తిద్దామన్నారు. శానిటరీ చెత్త,తడి చెత్త,పొడి చెత్త, ప్రత్యేక చెత్తపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్ రావు,మాజీ ఎంపిటిసి తమ్ముడవేన మల్లేశం యాదవ్,విసారపు వెంకటేశం,కామరాజు,కొప్పుల శ్రీధర్,కొత్త రాజు,నల్లతీగల సతీష్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు,పంచాయతీ కార్యదర్శి మోహన్ రెడ్డి,అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మన జూలపల్లి మాజీ జెడ్పీటీసీ బోద్దుల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కందునూరిపల్లి ఉపసర్పంచ్ మెండ మహేష్,పసునూటి చందు,తొంటి తిరుపతి,మారం నాగరాజు,కొమ్మ రాజేశం,కొమ్మ కుమార్,కొమ్మ శేఖర్,మారం అనిల్,బైరా బక్కయ్య,కొమ్మ రాజయ్య,కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు రెట్టింపు ఆదాయం

రామగుండం నియోజకవర్గంలో సాగు విస్తరణకు ఎమ్మెల్యే పిలుపు

ఈసాలతక్కలపల్లిలో అవగాహన సదస్సు

పాలకుర్తి ,ప్రభాతవార్త:



ఆయిల్‌పామ్ సాగు రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచగలదని, రామగుండం నియోజకవర్గ రైతులు అధిక సంఖ్యలో ఈ పంట సాగు వైపు అడుగులు వేయాలని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సూచించారు. పాలకుర్తి మండలం ఈసాలతక్కలపల్లిలో బుధవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్‌పామ్ సాగు విస్తరణ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. సాగు లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడానికి ఉద్యానవన, వ్యవసాయ, భూగర్భ జలాల శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం, మొలిక సదుపాయాలు, ప్రోత్సాహకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చొరవతో ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు మొదటి విడతగా బోరుబావుల ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ గెలల ధర టన్నుకు రూ.23,852గా ఉందని, 2022లో సాగు ప్రారంభించిన రైతులు ఇప్పటికే దిగుబడులు పొందుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వస్తే రైతులకు మార్కెటింగ్ సౌలభ్యం మరింత పెరుగుతుందని అన్నారు.జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ సాగు చేపట్టే రైతులకు మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై వివిధ పథకాల కింద 70 నుంచి 90 శాతం వరకు సబ్సిడీలు అందిస్తున్నట్లు తెలిపారు. సాగు చేపట్టే రైతులకు శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.ఉద్యానవన శాఖ అధికారిణి జ్యోతి మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ పంటకు చీడపీడల ప్రభావం తక్కువగా ఉంటుందని, ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే సామర్థం ఉందని వివరించారు. తక్కువ నిర్వహణ వ్యయంతో దీర్ఘకాలిక ఆదాయం అందించే పంటగా ఇది రైతులకు ప్రయోజనకరమని పేర్కొన్నారు.కేషు కళ్యాణ్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, రైతుల ఉత్పత్తులకు సమీపంలోనే ప్రాసెసింగ్, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తిరుమల ఆయిల్ కంపెనీ ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వం గ్రామాలు

పట్టణాలు సంయుక్తంగా అభివృద్ధి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సూడా నిధులతో పరిసర గ్రామాల అభివృద్ధి

సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోనీ తెలంగాణ ప్రజాప్రభుత్వం అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో కృషి చేస్తూ పట్టణాలు, పల్లెలు సంయుక్తంగా అభివృద్ధి పనులు కేటాయిస్తూ, సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తూ ముందుకు సాగుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి మండలం కోనేరుపల్లిలో సుడా నిధులు 50లక్షలు మంజూరి చేయడం తో కేనేరుపల్లి నుండి రామడుగు మండలం కొరటపల్లి వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో సబ్బండ వర్గాల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోనీ తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మహిళా సాధికారత కై తెలంగాణ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నగర పరిధిలోని సుడా పరిధిలో ఉన్న గ్రామాల అభివృద్ధికి ఎన్ని నిధులైన కేటాయించి ఆ గ్రామాలను సర్వసుందరంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కొండగట్టు ఆలయం ఉత్సవ కమిటి చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, సర్పంచ్ లు గన్ను శ్రీనివాస్ రెడ్డి, కర్రె ప్రేమలత శ్రీనివాస్, లింగాల ఆనంద్, కౌన్సిలర్ లు కొట్టె సునీత అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, ఓలుగోతుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, పురం రాజేశం, మునిగాల చందు, నిజానపురం చందు, ముద్దసాని రంగన్న, ఒల్లాల కృష్ణహరి, మచ్చ రమేష్, పెద్ది రాజేందర్, ఆకుల సురేష్, కొట్టే చందు, కొలపురి శ్రీకాంత్, కళ్యాణపు శ్రీనివాస్, చాంద్ పాషా, మావురపు మహేష్, పిట్టల లాలూప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం భవనానికి నిధులు మంజూరు చేస్తా

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



మున్నూరు కాపు సంఘం భవనానికి నిధులు మంజూరు చేస్తామని, అలాగే నియోజకవర్గ పరిధిలో పలు సంఘ భవనం లకు ఇప్పటికే నిధులు కేటాయించామని, అవసరం ఉన్నవాటికి కూడా మంజూరి చేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం భవనానికి అదనపు నిధులు మంజూరు చేయాలని గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం సభ్యులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోనీ తెలంగాణ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కొండగట్టు ఆలయం ఉత్సవ కమిటి చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్నూరుకాపు సంఘం నాయకులు ఆకుల సురేష్, కొట్టే సునీత అశోక్, కొట్టె చందు తో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరగాలి

మల్యాల /ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గ్రామ ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము కోరారు, బుధవారం మండలంలోని రాజారం గ్రామంలో జరిగిన బడిబాట ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం గ్రామస్తుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, ఈ సంవత్సరం నుండి విద్యార్థులకు అల్పాహారం కూడా అందజేయడం జరుగుతుందని, పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తున్నామని గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని ఆయన కోరారు, కార్యక్రమంలో మండల విద్యాధికారి జయసింహారావు, సర్పంచ్ గుర్రం విజయ్ కుమార్, ఉప సర్పంచ్ బక్క శెట్టి శ్రీనివాస్ పటేల్, పాఠశాల హెడ్ మాస్టర్ అశోక్ పాల్గొన్నారు,

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరగాలి

మల్యాల /ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గ్రామ ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము కోరారు, బుధవారం మండలంలోని రాజారం గ్రామంలో జరిగిన బడిబాట ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం గ్రామస్తుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, ఈ సంవత్సరం నుండి విద్యార్థులకు అల్పాహారం కూడా అందజేయడం జరుగుతుందని, పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తున్నామని గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని ఆయన కోరారు, కార్యక్రమంలో మండల విద్యాధికారి జయసింహారావు, సర్పంచ్ గుర్రం విజయ్ కుమార్, ఉప సర్పంచ్ బక్క శెట్టి శ్రీనివాస్ పటేల్, పాఠశాల హెడ్ మాస్టర్ అశోక్ పాల్గొన్నారు,

ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలంలోని తాటి పల్లి ప్రభుత్వ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో (బాలికల) 202027 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న అతిధి ఉపాధ్యాయుల భర్తీకి ఆసక్తి అనుభవం కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు, పాఠశాలలో హిందీ ఇంగ్లీష్, సంస్కృతం ,గణితం, బయోలాజీ ,బోటాని, జులాజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ అతిధి అధ్యాపక సిబ్బంది పోస్టులు ఉన్నట్లు ఆసక్తిగల అభ్యర్థులకు డెమో నిర్వహించడం జరుగుతుందన్నారు, అభ్యర్థులు తమ బయోడేటాను ఈనెల 10లోగా ఈ మెయిల్ principal tsrs thatipally!! gmail కు పంపాలని, మరిన్ని వివరాలకు సెల్ 9866559701 నంబర్ లో సంప్రదించాలన్నారు,

అంజన్న సేవలో యాదవ సహకార కార్పొరేషన్ చైర్మన్

మల్యాల /ప్రభాతవార్త జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని బుధవారం తెలంగాణ రాష్ట్ర యాదవ సహకార కార్పొరేషన్ చైర్మన్ మారబోయిన రఘునాథ్ యాదవ్ దర్శించుకున్నారు, ఆలయ అధికారులు అర్చకులు సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా, ఆలయ ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి వేదోక్త ఆశీర్వచనాలను అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు, కార్యక్రమంలో సూపర్డెంట్ ఉపాధ్యాయ చంద్రశేఖర్ పాల్గొన్నారు,

చొప్పదండి వార్త

శభాష్ సర్పంచ్ సాబ్

దగ్గరుండి సమస్యలు తీర్చిన సర్పంచ్

అంధకారం లో ప్రజలు

శ్రమించి ఏర్పాట్లు పూర్తి చేసిన సర్పంచ్

చొప్పదండి,ప్రభాతవార్త:



రెండురోజుల క్రితం చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో ప్రకృతి విలయతాండవం సంభవించడం తో పెద్ద ఎత్తున చెట్లు విరిగి పోవడం, విద్యుత్ స్తంభాలు విరిగి పడి, తీగెలు పడిపోవడం తో గ్రామస్థులు కరెంట్ లేక మనస్థలు పడ్డారు. రాత్రి పూట కరెంట్ లేకపోవడం తో గ్రామంలో ఇళ్లలో ఉన్న వారంతా దోమల తాకిడితో నరకయాతన అనుభవించారు. దీంతో గ్రామ సర్పంచ్ కర్రె ప్రేమలత జెనరేటర్ ఏర్పాటు చేసి విద్యుత్ అధికారులతో కలిసి విద్యుత్ స్తంభాలు, తీగెలు సరి చేయించారు. అప్పటికప్పుడు స్పందించి దగ్గర ఉండి సమస్యను తీర్చిన సర్పంచ్ ను గ్రామస్థులు అభినందించారు.

ఘనంగా వేణుగోపాల స్వామి కళ్యాణం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండలం కోనేరుపల్లె గ్రామంలో గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజు, ఆలయ కమిటీ మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు స్వామివారి కళ్యాణ మహోత్సవానికి గురువారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి. అనంతరం కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, కాట్నపల్లి సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్స్ కొట్టే అశోక్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి,పిట్టల వెంకటేష్, వడ్లూరి అనుష శ్యామ్ సుందర్, వల్లాల కృష్ణహరి, ఎడవెల్లి జనార్దన్, ఎన్నం మనోహర్, నెరువట్ల మల్లేశం, గాజంగి రాములు, చుప్ప శ్రీనివాస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే... సుడా చైర్మన్ లకు గ్రామస్థుల ఘన స్వాగతం

సన్మానంచొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండల పరిధిలోని కోనేరుపల్లి గ్రామం లో 50లక్షల సూడా నిధులు గ్రామ అభివృద్ధి కి మంజూరి చేయడం తో కేనేరుపల్లి గ్రామస్థులు సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు ఆధ్వర్యం లో డి సి సి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంలను బుధవారం గ్రామం లో వారికి ఘన స్వాగతం పలికి.. గజమాల తో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కాసు వేణుగోపాల్ రాజు, కాట్నపల్లి సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

పట్టణ ప్రగతిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి

- వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- వార్డు ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం

వేములవాడ, ప్రభాతవార్త:

పట్టణ ప్రగతిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన వార్డు ఆఫీసర్లతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. నేటి నుంచి ప్రారంభం కానున్న వార్డు సమావేశాలను అత్యంత ప్రణాళికబద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శాసన సభ్యుల ఆశయాలకు అనుగుణంగా పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు కార్యక్రమాలు ఎంతగానో దోహద పడతాయన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. పట్టణంలో



పారిశుధ్యాన్ని మెరుగు పరచడానికి సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ 2026 నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడికక్కడ చెత్తను శాస్త్రీయంగా సేకరించి, తరలించాలని ఆదేశించారు. వార్డు సభలకు వచ్చే ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించి, వార్డు సభల ద్వారానే వాటిని తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, వార్డు ఆఫీసర్లు తదితరులున్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

- చెడు అలవాట్లకు బానిసవ్వకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

- బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహా రావు

వేములవాడ, ప్రభాతవార్త:

క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపాలని బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహా రావు అన్నారు. పోలీసు అమరవీరుల స్మారకార్థం రాజన్న ప్రీమియర్ లీగ్ సీజన్ 8 గ్రేస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన బుధవారం టాస్ వేసి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు



ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, రేగుల రాజేశం, కమలాకర్ రెడ్డి, మంత సందీప్, పబ్బ మహేష్, సంతోష్, శేఖర్, అనిల్, టోర్నమెంట్ నిర్వహకులు పిల్లి నిఖిల్, మర్రిశెట్టి రాజు, నవీన్, జక్కని శేఖర్ తదితరులున్నారు.

ఎన్గల్‌లో నడవని చెత్త బండి

గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు చెత్త వేసి నిరసన

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

చందుర్తి / ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో గత 15 రోజుల నుండి చెత్త ట్రాక్టర్ రాకపోవడంతో విసుకు చెందిన ఇదే గ్రామానికి చెందిన రేగుల వికాస్ అనే యువకుడు చెత్తను గ్రామపంచాయతీ కార్యాలయం ముందు వేసి నిరసన తెలుపడంతో ఈ విషయాన్ని గ్రహించిన సర్పంచ్ భర్త, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి యువకుడు వికాస్ పై చందు ర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, వికాస్ ఇంట్లో శుభకార్యం జరగడంతో ఇంటి ముందు చెత్త పేరు కపోవడంతో విసుగు చెందిన యువకుడు చెత్తను గ్రామపం చాయతీ కార్యాలయం ముందు పడవేశాడు, ఈ సంఘటనపై పోలీసులు గ్రామంలో విచారణ చేపట్టారు, ఇరు వర్గాలలను సముదాయించారు, ప్రజా పాలనలో ప్రశ్నిస్తే కేసులు నమోదు చేస్తారా.... అని వికాస్ అనే యువకుడు వాపోయాడు, ప్రజా పాలన ప్రభుత్వంలో అలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు.

జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన కేసీసీ క్రికెట్ జట్టు

ప్రథమ స్థానం సాధించి మండలానికి కీర్తి

ప్రభాతవార్త కోనరావుపేట కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన కేసీసీ క్రికెట్ జట్టు జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానం సాధించింది.వన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొన్న కేసీసీ జట్టు అన్ని మ్యాచ్‌ల్లో మెరుగైన ఆటతీరును ప్రదర్శించి విజేతగా నిలిచింది. జట్టు సభ్యులు సమిష్టి కృషితో ఆకట్టుకుని ట్రోఫీని కైవసం చేసుకున్నారు.జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన జట్టు సభ్యులను క్రీడాభిమానులు, గ్రామస్తులు, యువకులు అభినం దించారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించి మరిన్ని విజ యాలు సాధించాలని ఆకాంక్షించారు.



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

చందుర్తి / ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రధానోపా ధ్యాయులు ముఖేష్ అన్నారు. చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల పనితీరును విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఉన్నత లక్ష్యాలు కలిగిన నాణ్యమైన విద్యను అందిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాందాడి శ్రీనివాసరెడ్డి, కోరెపు శ్రీనివాస్, మాదవి, నవ్యలు పాల్గొన్నారు, అలాగే మండలంలో మిగతా గ్రామాల్లో కూడా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

పిల్లలను సర్కారు బడుల్లోనే చేర్పించాలి

తుర్కల మద్దికుంట సర్పంచ్ గోగు రాజయ్య పిలుపు

ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: బడీడు పిల్లలను సర్కారు బడుల్లోనే చేర్పించాలని తుర్కల మద్దికుంట సర్పంచ్ గోగు రాజయ్య తల్లిదండ్రులను కోరారు. బుధవారం పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామంలోని ప్రాథ మిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీలో తుర్కల మద్దికుంట సర్పంచ్ గోగు రాజయ్య పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని తుర్కల మద్దికుంట సర్పంచ్ గోగు రాజయ్య చెప్పారు. ఈ బడిబాట అవగాహన కార్యక్రమం, ర్యాలీలో ఉపసర్పంచ్ తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



వేములవాడ

హనుమాజీపేటలో కాంగ్రెస్‌కు భారీ బలం..

-ఉపసర్పంచ్‌తో పాటు 50 మంది చేరిక

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి భారీగా చేరికలు జరిగాయి. గ్రామ ఉపసర్పంచ్ ఆవునూరి శంకరవ్వ-శంకరయ్య దంపతుల ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, ముఖ్య కార్యకర్తలు సహా సుమారు 50 మంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ వైపు వస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. హనుమాజీపేట గ్రామంలో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.జిల్లాలో వడ్ల కొనుగోళ్లు తుది దశకు చేరుకున్నాయని, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. వడ్ల కొనుగోళ్లపై కొందరు రాజకీయ స్వార్థంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి పుకార్లను రైతులు నమ్మవద్దని సూచించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సోయినేని కరుణాకర్, జిల్లా కార్యదర్శి వకులాభరణం శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సామ తిరుపతిరెడ్డి, చిలుక ప్రభాకర్ ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తీగల ఎల్లయ్య గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, చెన్నడి శ్యామల గోవర్ధన్ రెడ్డి , పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన శనిగారం పరశురాం కుటుంబానికి బియ్యం అందజేసినట్లు శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు వంగపల్లి పరశురాములు తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పరుశురాం కుటుంబాన్ని పరామర్శించి,50 కిలోల బియ్యం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ ప్రధాన కార్యదర్శి వంగపల్లి దేవరాజ్, వంగపల్లి శేఖర్, యూత్ అధ్యక్షుడు వంగపల్లి రాము, శినిగరం మల్లేశం, పరశురాములు, గ్రామ కుల సభ్యులు ఉన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టి వేత:కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము కోర్కల్ మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన కొలిపాక తిరుపతికి చెందిన టిజి 02 టి 4624 నెంబర్ గల ట్రాక్టర్ లో డ్రైవర్ రే గుల సతీష్ బుధవారం వీణవంక మండల కేంద్రంలో నీ కల్వ ల రోడ్డు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా అటు వైపు నుండి ఎదురుగా వచ్చిన పోలీసులు ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి పై ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.ఇదిలా ఉండగా జమ్మికుంట మండలం తనుగుల మానేరు వాగు నుండి కమలాపూర్ మండలం లోని కన్నూరు కు చెందిన ట్రాక్టర్లో ఇసుకను తరలిస్తుండగా పోతిరెడ్డి పల్లి శివారులో పట్టు కొని స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని,డ్రైవర్ పై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలి : జిఎంలు

రామగిరి ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ లో భాగంగా జూన్1 నుండి 12 వరకు వివిధ సంస్థలకు పర్యావరణం పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమాన్ని బుధవారం ఆర్ జి3, ఏపీఏ జిఎం కార్యాలయం నందు నిర్వహించారు.మంథని అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ దేవదాస్ కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు పర్యావరణం పై అవగాహన కల్పించారు. సింగరేణి సంస్థ ప్రతి సంవత్సరం తమ వంతు బాధ్యతగా ఎన్నో లక్షల మొక్కలను నాటుతుందని అందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఇట్టి కార్యక్రమానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పాల్గొన్నారు.వారు



మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ, ప్రతి సంవత్సరం మొక్కలను నాటాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రతి సంవత్సరం సింగరేణి సంస్థ నాటుతున్న మొక్కల వివరాలను తెలిపారు.కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటుజియంలు బండి సత్యనారాయణ, బి.వి.సత్య నారాయణ, పర్యావరణాధికారి రాజారెడ్డి, విభాగధిపతులు బి.టి.మురళీ కృష్ణ, బి.సుదర్శనం, అఫ్సర్ పాష, రాజేశ్వరి, శ్యామల, అటవీశాఖ అధికారులు మంగీలాల్, శ్రీకాంత్, వరప్రసాద్ తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ముత్తారం ఎంఈఓ ఎన్. హరిప్రసాద్

మచ్చుపేట, కేశనపల్లి పాఠశాలల్లో నియామకాలు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలో ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) ఎన్. హరిప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20262027 విద్యా సంవత్సరానికి గాను మండలంలోని ఎంపీపీఎస్ మచ్చుపేట, ఎంపీయూపీఎస్ కేశనపల్లి పాఠశాలల్లో నూతనంగా ప్రీప్రైమరీ తరగతులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ రెండు ప్రభుత్వ పాఠశాలల్లో 10 నెలల గౌరవ వేతనంతో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేసేందుకు ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల నియామకం చేపట్టనున్నట్లు తెలిపారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ (10బి2) లేదా దానికి సమానమైన విద్యార్హత ఉండాలని, ప్రారంభ బాల్య



విద్య లేదా ప్రాథమిక బోధనలో అర్హతలు ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని వివరించారు. ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత ఉండాలన్నారు. అభ్యర్థుల ఎంపికలో పాఠశాల ఉన్న ఆవాసం (హాబిటేషన్), గ్రామ పంచాయతీ, మండలం, జిల్లా క్రమంలో ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, మాజీ సైనికులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వయో సడలింపు ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులకు విద్యార్హత, వయస్సు, ఇతర సంబంధిత సర్టిఫికెట్లను జతచేసి ఆయా ప్రీప్రైమరీ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు జూన్ 9వ తేదీలోగా సమర్పించాలని ఎంఈఓ హరిప్రసాద్ కోరారు.

మంథని వార్త

ఓపెన్ జిమ్ పరికరాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ పరికరాలను మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ పరిశీలించారు. బుధవారం మున్సిపల్ ఏఈ మోనిక తో కలిపి ఆయన ఓపెన్ జిమ్ పరికరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఓపెన్ జిమ్ ను ప్రారంభించనున్నారని దీనికోసం ఓపెన్ జిమ్ ఏర్పాట్లు చిన్న చిన్న లోపాలు గుర్తించినట్లు ఆయన తెలిపారు. వీటిని సరిదిద్ది ప్రారంభానికి ఓపెన్ జిమ్ ను సిద్ధం చేస్తున్నట్లు అయన తెలిపారు. ఆయన వెంట మంథని రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షుడు ఎంఎస్ రెడ్డి ఉన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఇంటిపై చర్యలు తీసుకోవాలి

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు కు సంబంధించి గాంధీ చౌక్ లో ఇంటి నెంబర్ 598 వడ్లకొండ జ్యోతి నిబంధనకు విరుద్ధంగా సెట్ బ్యాక్ లేకుండా నిర్మించిన ఇంటిపై అధికారులు చర్యలు తీసుకోవాలని మంథని కి చెందిన తాటిపాముల నరేష్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సెట్ బ్యాక్ లేకుండా ఇంటిని నిర్మించడంతో పాటుగా మూడు ఫ్లోర్లుగా ఇంటిని నిర్మించటం తో పాటు మూడు ఫీట్లు రోడ్డు మీదికి వచ్చి బాల్కనీ నిర్మించారని పేర్కొన్నారు. వడ్లకొండ జ్యోతి భర్త వీకే రవి కౌన్సిలర్ గా ఉన్న సమయంలో తన పలుకుబడి ని ఉపయోగించి అక్రమంగా నిర్మాణం చేశాడని దీనిపైన పూర్తి ఆధారాలతో జిల్లా కలెక్టర్ కు,మంథని మున్సిపల్ కమిషనర్ కు, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా సమాచార హక్కు చట్టం కింద ఫిర్యాదు మున్సిపల్ కార్యాలయం లో ఫిర్యాదు చేసినట్లు అయన తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు. మైదబండ గ్రామంలో ఎర్రం మమత, ఎర్రం నర్సయ్య లు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మచ్చుపేట గ్రామంలో అలిశెట్టి రామస్వామి, గొర్ల రాధ లు ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబాలను పరామర్శించారు.



ఆలిండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ వర్కింగ్ కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయండి

సిఐటీయు బ్రాంచ్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య

రామగిరి ప్రభాతవార్త:



ఈ నెల 13,14 తేదీలలో గోదావరిఖని శారదానగర్ రెడ్డి పంక్షన్ హాల్ లో జరిగే ఆలిండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ వర్కింగ్ కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని సిఐటియు బ్రాంచి కార్యదర్శి దొమ్మటి కొమురయ్యపిలుపునిచ్చారు. బుధవారం ఆర్ జి త్రీ లోని అన్ని మైన్స్ లలో సిఐటియు ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆలిండియా సిఐటియు నాయకులు మరియు అన్ని బొగ్గు పరిశ్రమల సిఐటియు నాయకులు, వేజ్ బోర్డు సభ్యులు పాల్గొని బొగ్గుపరిశ్రమ స్థితిగతులు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బొగ్గు పరిశ్రమను ఏరకంగా నిర్వీర్య చర్యలు చేపడుతున్నాయని వాటిని తిప్పికొట్టే పోరాటాలకు కార్యాచరణ,4లేబర్ కోడ్స్ బొగ్గు పరిశ్రమలో అమలుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం మొదలు పెట్టిందనీ వాటిని ఎలా తిప్పికొట్టాలి,29 కార్మిక చట్టాలు సాధనకు పోరాట రూపకల్పన,12వ,వేజ్ బోర్డు సాధనకు తీసుకోవలసిన చర్యలు, మెడికల్ బోర్డ్, సొంత ఇంటికళ,సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే 54వేల కోట్ల రూపాయలు సాధన, కొత్త బావులు మరియు బొగ్గు పరిశ్రమల పరిరక్షణ,ఉద్యో భద్రత కోసం ఇంకా చాలా అంశాల పైన చర్చించి పోరాట రూపకల్పన జరుగుననీ కావున ఈ నెల గోదావరిఖనిలో 14న సాయంత్రం 3 గంటలకు నాయకులకు కార్మికులతో ఇస్టాగోష్టి నిర్వహించబడుననీ కావున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం.వెంకటేశ్వర్లు,వి.వి.రెడ్డి, డి.రవి కుమార్, ఎం.సదానందం ఐ.శ్రీనివాస్,ఆర్.శ్రీనివాస్,కే.రాజేష్ తిరుపతి, విజేందర్ రెడ్డి,ప్రవీణ్,కార్తీక్,శరత్,మధుబాబు,కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

గాజులపల్లిలో మద్యపాన నిషేధానికి గ్రామపంచాయతీ తీర్మానం

ఎక్సైజ్ సీఐకి తీర్మాన పత్రం అందజేత

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలం గాజులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మద్యపాన



విక్రయాలను పూర్తిగా నిరోధించాలని గ్రామ ప్రజలు కోరడంతో గ్రామపంచాయతీ ప్రత్యేక తీర్మానం చేసింది. గ్రామ సర్పంచ్ కరెంగుల సుధాకర్, ఉప సర్పంచ్ కోడి సురేష్ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి మద్యపాన నిషేధంపై సమావేశం నిర్వహించి తీర్మానం చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో ఎవరూ మద్యం విక్రయాలు చేపట్టరాదని, అక్రమంగా మద్యం అమ్మకాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని తీర్మానంలో పేర్కొన్నారు. గ్రామంలో మద్యపాన నిర్మూలన ద్వారా కుటుంబాల ఆర్థిక, సామాజిక పరిస్థితులు మెరుగుపడతాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.అనంతరం మద్యపాన నిషేధానికి సంబంధించిన తీర్మాన పత్రాన్ని మంథని ఎక్సైజ్ సీఐ రాకేష్‌కు సర్పంచ్ సుధాకర్, ఉప సర్పంచ్ సురేష్ అందజేశారు. గాజులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎలాంటి మద్యం విక్రయాలు జరగకుండా పర్యవేక్షించాలని వారు సీఐని కోరారు.

పార్థివ దేహానికి నివాళులర్పించిన సర్పంచ్

దహన సంస్కారాలకు ఐదు వేల రూపాయలు అందజేత

రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ఆసం నర్సయ్య బుధవారం మృతిచెందగా ఆయన పార్థివ దేహానికి గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంతేకాకుండా నిరుపేద కుటుంబానికి చెందిన ఆసం నర్సయ్య దహన సంస్కారాల నిమిత్తం తన వంతు సహాయంగా 5,000 రూపాయలు సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అందజేసి తన ఉదారతను చాటుకున్నారు.



ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ పోలీసులే ప్రజలకు ఆదర్శంగా నిలవాలి

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ పోలీసులే ప్రజలకు ఆదర్శంగా నిలవాలి అని రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ (సీపీ) అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. బుధవారం పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో పోలీసు సిబ్బందికి హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పోలీసు సిబ్బందికి హెల్మెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే కానిస్టేబుళ్ల నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. 2 చక్రాల వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం, 4 చక్రాల వాహనాల్లో ప్రయాణించే సమయంలో సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరి అని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన బాధ్యత ఉందని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా



తగ్గించవచ్చని పేర్కొన్నారు. భద్రత విషయంలో ఎలాంటి నిరక్ష్యం ప్రదర్శించకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ట్రాఫిక్ నియమాలను పాటించడం అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రజలకు చట్టాలు, నిబంధనలపై అవగాహన కల్పించే బాధ్యత పోలీసులపై ఉంటుందని, అందువల్ల పోలీసు సిబ్బంది ముందుగా నిబంధనలు పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.

ఇద్దరు మైనర్ బాలురులపై పోక్సో నమోదు

చందుర్తి / ప్రభాతవార్త

మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించడంతో పాటు చంపేస్తామని బెదిరించిన మైనర్ బాలుడి తో అతనికి సహకరించిన మరో బాలునిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ, జిల్లెల రమేష్ బుధవారం తెలిపారు.ఎస్సై కథనం ప్రకారం చందుర్తి మండలం లోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను(14) రుద్రంగి మండలం మానాల గ్రామం చెందిన మైనర్ బాలుడు చందుర్తి మండలం చెందిన ఓ గ్రామంలోని బాలికకు తరచూ ఫోన్ చేస్తూ ప్రేమిస్తున్నానని వేధించాడు. ఈనెల 2న రాత్రి సమయంలో బాలిక ఇంటి వద్దకు బాలుడు మరో బాలుడు తో బైక్ పై వచ్చి బాలికకు ఫోన్ చేసి బయటకు రావాలని బయటకు రాకపోతే చంపేస్తానని బాలికను బెదిరించాడు. బాలిక బయటకు రావడంతో ఇంటికి కొద్ది దూరంలోని గుడిసె వద్దకు తీసుకెళ్లి, అసభ్యకరంగా ఫుప్రవర్తించాడని బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు మైనర్ బాలురలపై పోస్కో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయులు, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి మండలంలోని నంచర్ల, సుద్దపల్లి, నామాపూర్, వెంగళాయిపేట గ్రామాల ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీగా ఉన్న మహిళ ఉపాధ్యాయులు, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి సులోచన తెలిపారు. ఉపాధ్యాయ పోస్టులకు ఇంటర్మీడియట్ తో పూర్వ ప్రాథమిక విద్య కోర్స్ లేదా డి.ఎడ్ అర్హత కలిగిన వారు, ఆయా పోస్ట్ కు ఏడవ తరగతి తూర్జత పొందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఉపాధ్యాయ పోస్టులకు నెలకు రూ. 8 వేలు, ఆయా పోస్టులకు రూ.6 వేలు గౌరవ వేతనం అందజేయనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 3వ తేదీ నుంచి 6వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సంబంధిత ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులతో పాటు ఆధార్ కార్డు జతచేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ప్రీ ప్రైమరీ టీచర్, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని చిలువకోడూరు, చందోలి, ఇస్రాజ్‌పల్లి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్య ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రీ ప్రైమరీ టీచర్, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి చెరుకు రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు.ప్రీ ప్రైమరీ టీచర్ పోస్టుకు ఇంటర్మీడియట్‌తో పాటు ప్రీ ప్రైమరీ ట్రైనింగ్ సర్టిఫికెట్ కలిగిన వారు అర్హులని, ఆయా పోస్టుకు ఏడవ తరగతి ఉత్తీర్ణతతో పాటు సంబంధిత సర్టిఫికెట్ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ప్రీ ప్రైమరీ టీచర్ పోస్టుకు నెలకు రూ.8,000, ఆయా పోస్టుకు రూ.6,000 వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.అర్హత కలిగిన అభ్యర్థులు అవసరమైన విద్యార్హత ధ్రువపత్రాలను జత చేసి ఈ నెల 3వ తేదీ నుంచి 6వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

గోదావరి పుష్కరాలకు రూ 100 కోట్ల నిధులు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్

వెల్గటూర్ ప్రభాతవార్త :



2027లో రానున్న గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు ,ఇప్పటికే గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ 100 కోట్లు విడుదల చేసిందని ఆయన తెలిపారు , బుధవారం జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలంలో రోడ్ల భవనాల శాఖ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలిసి పర్యటించారు వెల్గటూర్ నుండి రాజక్క పల్లి వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం చేయాలని అధికారుల కు సూచించారు అదేవిధంగా వెల్గటూర్లో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద పర్యాటకులను ఆకర్షించే విధంగా బోటింగ్ సౌకర్యం కల్పించాలని మంత్రి సూచించారు కోటిలింగాల నుండి పాసిగాం వరకు నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు ధర్మపురి పట్టణంలో మంగల్హాట్ నుండి బ్రాహ్మణ సంఘం పోచమ్మ గుడి మీదుగా దమ్మన్నపేట రోడ్డుకు కలిసే విధంగా బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు , ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ఆగ మేఘాల మీద పనులు ప్రారంభించి నాణ్యతకు త్రిలోధకాలు ఇచ్చారని మంత్రి అన్నారు , పుష్కరాల సమయంలో పనులు నడవడంతో పుష్కరాలకు వచ్చిన భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి తెలిపారు ప్రస్తుతం ఏడాది ముందే పనులు ప్రారంభించి 2027 మార్చి వరకు పుష్కరాల పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు ట్రాఫిక్ సమస్యలు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ధర్మపురి నియోజకవర్గానికి పుష్కరాల సందర్భంగా పెద్ద ఎత్తున నిధులు తీసుకువస్తానని ఇచ్చిన మాట ప్రకారం పుష్కరాలకు ప్రత్యేక నిధులు తీసుకు వస్తున్నట్లు మంత్రి తెలిపారు , ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం చందనాపూర్ గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు యెరవెల్లి పురుషోత్తం తల్లి లక్ష్మీ శ్లకాంతమ్మ ఇటీవల మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను అలాగే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మేకల సాయి తండ్రి మేకల మల్లయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బుధవారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం వారి మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పేరాల మహేశ్వరరావు, స్థానిక సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ , మాజీ ఎంపీటీసీ ఏలువాక ఓదెలు, నాగ పెల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తదితరులు ఉన్నారు.

ధర్మపురి వార్త



అంగన్వాడి కేంద్రంలో పోషకాహారం పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త:



రాజరాంపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో బుధవారం చిన్నారుల పోషకాహారాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో గుడ్లు, బాలామృతం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ పాల్గొని చిన్నారులకు గుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పదార్థాలను ప్రతి చిన్నారి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో 6, 7, 8 తరగతుల ప్రవేశాలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి మోడల్ స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి 6వ, 7వ, 8వ తరగతులలో ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రవేశ పరీక్ష రాయని విద్యార్థులకు కూడా ప్రత్యేకంగా సీట్లు కేటాయించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఉత్తమ విద్యా ప్రమాణాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఆధునిక సౌకర్యాలతో కూడిన మోడల్ స్కూల్‌లో ప్రవేశం పొందేందుకు ఆసక్తి గల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాలలో సంప్రదించాలన్నారు.

పవన్ కళ్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు

తెలంగాణ ప్రజలు దయ గుణం ఉన్నవాళ్లు

జనసేన పోటీ చేసిన రెండోసారి అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్

వెల్గటూర్ ప్రభాత వార్త :

నోరు ఉందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ హితవు పలికారు , జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూర్ మండలంలో పుష్కరాల పనులపై అధికారులతో చర్చించారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాక్యాలపై మంత్రి స్పందించారు తెలంగాణ మీ జాగీర అంటూ పవన్ చేసిన వాక్యాలను మంత్రి తీవ్రంగా ఖండించారు నోరు ఉందని పవన్ కళ్యాణ్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే బాగుండదని హెచ్చరించారు పవన్ కళ్యాణ్ సభకు అనుమతి పై ప్రభుత్వ నిబంధనల ప్రకారం సభ నిర్వహణకు అనుమతి ఇస్తారని మంత్రి తెలిపారు పవన్ కళ్యాణ్ని హీరోగా అందరూ అభిమానిస్తారని మంత్రి అన్నారు తెలంగాణ ఆంధ్ర ప్రజలు అన్నదమ్ములు లాగా కలిసి మెలిసి ఉంటారని మంత్రి అన్నారు భారత దేశంలోనే తెలంగాణ ప్రజలకు ఉన్న మంచి మనసు ఎవరికీ ఉండదని మంత్రి తెలిపారు తెలంగాణ ప్రజలు దయా గుణంతో ఉంటారని వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మరో మారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మంత్రి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రాజక్క పల్లి సర్పంచ్ దోశెట్టి మల్లేష్ ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ మాజీ సర్పంచ్ మేరుగు మురళి ఉప సర్పంచ్ గంద్ర ప్రతాప్ రావు బందెల ఉదయ్ బోడ కుంటి రమేష్ గుమ్ముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు అత్యంత ప్రభావవంతమైన సాధనం

-పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

-నూతనంగా ఏర్పాటు చేసిన 65 సీసీ కెమెరాల ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త:





నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు అత్యంత ప్రభావవంతమైన సాధనం అని రామగుండం పోలీస్ కమిషనరేట్ సీపీ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్, పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో, పెద్దపల్లి పట్టణ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 65 సీసీ కెమెరాలను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ ఐలు లక్ష్మణరావు, నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పెద్దపల్లి పట్టణం ప్రస్తుతం నిఘానేత్రాల పర్యవేక్షణలో ఉందని, నేరాల నియంత్రణ, ప్రజల రక్షణ, భద్రతలో భాగంగా గతంలో ఏర్పాటు చేసిన 70 సీసీ కెమెరాలకు అదనంగా నేడు మరో 65 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయ రమణారావుకు అభినందనలు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గానికి ఒకేసారి 4 పోలీస్ స్టేషన్లు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఈ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు వల్ల ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు సానుకూల ఫలితాలను ఇచ్చిందన్నారు. గతంతో పోలిస్తే జిల్లాలో మహిళలపై జరిగే నేరాలు గణనీయంగా తగ్గాయని వెల్లడించారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల మధ్య తలెత్తే వివాదాల పరిష్కారంలో మహిళా పోలీస్ స్టేషన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కౌన్సెలింగ్ ద్వారా అనేక కుటుంబాలు తిరిగి కలుస్తుండటంతో కుటుంబ వ్యవస్థ బలోపేతం అవుతోందని తెలిపారు. పోలీస్ స్టేషన్లలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంగా ఉన్న పెద్దపల్లిలో ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు వంటి సంఘటనలను నివారించడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ముఖ్యంగా సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణ విషయంలో పోలీస్ కమిషనర్ చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. గతంలో పట్టణంలో ఏర్పాటు చేసిన అనేక సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించడంతో పాటు కొత్త కెమెరాలను ఏర్పాటు చేసి నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేశారని తెలిపారు. ప్రస్తుతం పెద్దపల్లి పట్టణంలోకి ఎవరు వస్తున్నారు, ఎవరు వెళ్తున్నారు అనే సమాచారాన్ని పర్యవేక్షించే విధంగా పోలీస్ స్టేషన్‌లో కమాండ్ అండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఆధునిక నిఘా వ్యవస్థను అందుబాటులో ఉంచినందుకు పెద్దపల్లి పోలీసులను అభినందించారు. ఇటీవల ఇతర ప్రాంతాల్లో జరిగిన దోపిడీ ఘటనలను ప్రస్తావిస్తూ, ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని చేపడుతున్న ఈ చర్యలు హర్షణీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్దపల్లి నియోజకవర్గంలో అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎసఐలు సహా పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. పెద్దపల్లి నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ ఎలాంటి అవినీతికి అవకాశం ఇవ్వకుండా ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కొనసాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. రామగుండం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి తమ అనుభవం, సమర్థ నాయకత్వంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పోలీసు సిబ్బంది నుంచి కమిషనర్ స్థాయి వరకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ఎసఐలు లక్ష్మణరావు, నరేష్, ప్రజాప్రతినిధులు, ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి అభివృద్ధి పనికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలి

- పనుల్లో మరింత వేగం పెంచాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్

- రాజన్న ఆలయ విస్తరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రధాన ఆలయ విస్తరణ, ఇతర ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (విటిఎడిఎ) ఆధ్వర్యంలో రాజన్న ఆలయయ విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, బద్ధి పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులు, ప్రధాన రోడ్డు విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగంగా పూర్తి చేయడంపై అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో వేగం పెంచాలని, అవసరమైన పని వారి సంఖ్యను మరింత పెంచాలని ఆదేశించారు. ప్రధాన ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జీ వరకు కొనసాగుతున్న ప్రధాన రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. పనుల పురోగతి, పూర్తి చేయడంపై వేములవాడ మున్సిపల్ అధికారులను ఆరా తీశారు. పనులు వేగంగా పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకు రావాలని ఆదేశించారు. రాజన్న, బద్ధి పోచమ్మ ఆలయాల విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులు, రోడ్డు విస్తరణ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారో గడువు తేదీ ఇవ్వాలని ఆయా శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ నరసింహా చారి, వేములవాడ ఆర్డీఓ కెఎస్‌బి కుమారి, ఆలయ డివ్యూటీ ఈవో భాస్కర్ శర్మ, ఆర్ అండ్ బి డిఈ శాంతయ్య, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహశీల్దార్ జయంత్, టిపిఓ అన్సార్ తదితరులున్నారు.

ప్రతి పాఠశాలలో 10 శాతం విద్యార్థుల నమోదు పెంచాలి

-విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి యోగితా రాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రతి పాఠశాలలో కనీసం 10 శాతం మేర విద్యార్థుల నమోదును పెంచాలని విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి యోగితా రాణి సూచించారు. బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల విద్యాశాఖ పనితీరును సమీక్షించారు. ఎఫ్ ఎల్ ఎన్, అకడమిక్ పనితీరు అంశాల్లో పెద్దపల్లి జిల్లా సాధిస్తున్న పురోగతి, జిల్లాలో ఉపాధ్యాయుల పనితీరుపై నిరంతర సమీక్షలు నిర్వహించడం, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయుల ద్వారా పాఠశాలల అకడమిక్ పురోగతిని పర్యవేక్షించడం, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను ప్రత్యేకంగా అభినందించారు. బడిబాట కార్యక్రమాన్ని గ్రామాలు, వార్డుల స్థాయిలో విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల నమోదును పెంచాలని యోగితా రాణి సూచించారు. పాఠశాల విద్యతో పాటు ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల్లో కూడా ప్రవేశాల పెంపుపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పాహార పథకం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం వంటి కార్యక్రమాలు ఈ విద్యా సంవత్సరంలో అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సదుపాయాలపై తల్లిదండ్రులు, విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. డిగ్రీ కళాశాలల్లో నైపుణ్యాధారిత విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థుల్లో ఉద్యోగ అవకాశాలను పెంపొందించే విధంగా కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన కుమారి, డీఈవో శారద, తదితరులు పాల్గొన్నారు.

పుష్కరాలకు అవసరమైన నిధులు సమకూర్చుతాం..

ఎక్కడ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోండి..

పుష్కరాల సమీక్ష సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు అవసరమైన నిధులు తీసుకువస్తానని భక్తులకు ఎక్కడ అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలపై జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో పాటు రోడ్లు భవనాల శాఖ అధికారులు, పంచాయతీరాజ్, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం బడ్జెట్ల లో వెయ్యి కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాలకు కేటాయించిన పుష్కరాల నిధుల్లో జగిత్యాల జిల్లా రూ. 117 .08 కోట్లు కేటాయించినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. మొదటి విడుదల కేటాయించిన నిధుల్లో ధర్మపురిలో అభివృద్ధి పనులకు రూ. 83.07 కోట్లు కోటిలింగాలకు రూ. 34. 01 కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ధర్మపురికి ఇరిగేషన్ శాఖ ద్వారా రూ. 22.02 కోట్లు, రోడ్లు భవనాల శాఖ ద్వారా రూ. 25.08 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ. 25.07 కోట్లు, దేవా దాయ శాఖ ద్వారా రూ.10 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. కోటిలింగాలకు నీటి పారుదల శాఖ ద్వారా రూ 16.01 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ. 8 కోట్లు దేవాదాయ శాఖ ద్వారా రూ. 10 కోట్లు ట్రైర్ వన్ లో విడుదలైనట్లు మంత్రి వివరించారు. ఇందుకు సంబంధించిన టెండర్లు త్వరలోనే పూర్తి అవుతాయని మంత్రి తెలిపారు. భక్తుల సౌకర్యం కోసం చేపట్టాల్సిన పనులను అంచనాలు వేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఎందుకు సంబంధించిన నిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారితో చర్చించి విడుదలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.



మహిళలు నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి

జిల్లా సెర్ప్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ పి. సునీత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గ్రామీణ ప్రాంత మహిళలు వారు ఆర్థికంగా ఎదగడానికి కావలసిన నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని జిల్లా సెర్ప్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ పి. సునీత అన్నారు. జిల్లా కేంద్రం లో గల గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో బుధవారం మహిళలకు ఎంబ్రాడయిరి మొదటి రోజు శిక్షణ తరగతులకు వారు హాజరై శిక్షణ యొక్క అవశ్యకత ను, సెర్ప్ ద్వారా అందించే సదుపాయాల గూర్చి, వ్యక్తిత్వ వికాసం పై మాట్లాడుతు సెర్ప్ ద్వారా గ్రామీణ ప్రాంత మహిళలకు ఆయా రంగాలలో శిక్షణ తరగతులు యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్. సెటి లో నిపుణుల ద్వారా ఉచిత శిక్షణ తరగతులు ఇవ్వడం జరుగుతుందని, తదుపరి వారికీ కావల్సిన ఋణం బ్యాంక్ ల ద్వారా అందించి యూనిట్లను నెలకొలపే విదంగా ప్రోత్సాహించడం జరుగుతుందని అన్నారు.వారితో జిల్లా ప్రాజెక్టు అధికారి ఎస్. రమేష్, డైరెక్టర్ యం. బాపు, జిల్లా ఆపియం గారు, శిక్షణ కేంద్రం డైరెక్టర్ ఎపియం వి. గంగాధర్, శిక్షకులు,సిబ్బంది, ఆయా మండలాల నుండి శిక్షణకు హాజరైయ్యే సభ్యులు తదితరులు హాజరయ్యారు.

ఎంజిఎం పై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

ఎంజిఎం సమస్యలపై అభివృద్ధి కమిటీ సమావేశం వైద్యులు, సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి కడియం కావ్య

ఎంజీఎం అభివృద్ధికి ఆర్థిక సహకారం అందిస్తాం కొండా సురేఖ,కేఆర్ నాగరాజు



వరంగల్ సిటి జూన్3 ప్రభాతవార్త

ఎంజీఎం ఆసుపత్రిలో నెలకొన్న మౌలిక వసతులు,సిబ్బంది కొరత, వైద్య పరికరాల అవసరాలు,ఆరోగ్యశ్రీ రివాల్వింగ్ ఫండ్,నర్సింగ్ పాఠశాల భవనం,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన బుధవారం ఎంజీఎం అభివృద్ధి కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో రాష్ట్ర అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన నిధులు,పరికరాల సమీకరణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. శిథిలావస్థకు చేరుకున్న నర్సింగ్ స్కూల్ భవనం సమస్య,ఆసుపత్రి మౌలిక వసతుల అభివృద్ధి,పరికరాల మరమ్మతులు, సిబ్బంది భర్తీ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులు,పాఠశాలల్లో ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు చేపట్టిందని, గతంతో పోలిస్తే ఎంజీఎంలో వైద్య సేవలు మెరుగుపడ్డాయని ఆమె పేర్కొన్నారు.ఎంజీఎం పై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడంలో వైద్యుల పాత్ర కీలకమని అన్నారు.ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి,సమస్యల పరిష్కారం కోసం హెచ్‌డీఎస్ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ పీఎంఎస్ఎస్‌వై పథకం కింద మరిన్ని నిధులకు కృషి చేస్తానని తెలిపారు.న్యూరో సర్జరీల విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. వైద్యులు,సిబ్బంది బయోమెట్రిక్ హాజరు నమోదు తప్పనిసరని సూచించారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఎంజీఎం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు వైద్యులను నియమించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఆసుపత్రుల ప్రక్షాళన, అభివృద్ధి, నాణ్యమైన వైద్య సేవలందించడంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. ఎంజీఎం అభివృద్ధి కమిటీ సమావేశాల ద్వారా మౌలిక వసతులు, మానవ వనరులు,పరిపాలనా అంశాలపై తరచూ సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం మంత్రి కొండా సురేఖ ఎంజీఎం ఆసుపత్రిలోని ఏఎంసీ కేర్ సెంటర్‌ను సందర్శించి రోగులను పరామర్శించారు.ఈ సమావేశంలో ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్రారెడ్డి,డాక్టర్ అశ్విన్‌కుమార్,జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, డీబీసీడీవో పుష్పలత, డీటీడీవో నారాయణరెడ్డి, డీఆర్‌డీవో నాగపద్మజ, అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ బి. శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ టి. రఘునాథ్‌స్వామి,డాక్టర్ రామ్‌కుమార్‌రెడ్డి,డాక్టర్ సీహెచ్. మురళి,డాక్టర్ అనిల్,కేఎస్‌కే ప్రసాద్, డాక్టర్ లోకేష్‌కుమార్, డాక్టర్ మన్మోహన్‌రాజ్, ఐఆర్‌సీఎస్ ప్రతినిధి ఈవి శ్రీనివాస్,వనపర్తి శ్రీనివాస్, కన్నోజు లావణ్య రమేష్, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ సంధ్య,డాక్టర్ శరత్‌బాబు, ఎంజీఎం వైద్యులు,అభివృద్ధి కమిటీ సభ్యులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో సొంతింటి కల సాకారం

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

వెల్దిలో నూతన ఇందిరమ్మ గృహప్రవేశాలు..

మానకొండూర్,ప్రభాతవార్త:



ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల సాకారం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, డాక్టర్ సెల్ అడ్వైజర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం.. మానకొండూర్ మండలం వెల్ది గ్రామంలో వేల్పుల రమ, వేల్పుల సరిత, మద్దెల ఉజ్వల, ఇల్లందుల స్వరూప, నగునూరి లక్ష్మి కి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేయగా, నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తుందన్నారు. అందుకే ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, తాగునీరు, రహదారులు, విద్యుత్, విద్య, వైద్య రంగాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి కొనసాగుతోందన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ రెండో విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ల పోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, మండల తహసీల్దార్ విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్ , పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, తోట శ్రీనివాస్, కోండ్ర సురేష్, తాళ్లపల్లి నరేష్, శంకర్, రామిడి తిరుపతి, సాయిరి దేవయ్య, కానిగంటి రమేశ్, గుజ్జ ప్రభాకర్ బాపు రావు, రేవన్, కనకం కుమార్, మాతంగి సహదేవ్, బందెల మహేందర్, ఆరెల్లి సాయి గౌడ్, గ్రామ ఆలయ చైర్మన్ విశ్వనాథ చారి, గ్రామపంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, డి ఈ, ఏ ఈ,తదితరులు పాల్గొన్నారు.

బదిలీ పై వెళ్తున్న ఏరియా ఇంజనీర్ల లకు ఆత్మీయ సన్మానం

రామగిరి ప్రభాతవార్త

రామగుండం3 ఏరియా లో ఏరియా ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తూ ఎస్టిపిపి పవర్ ప్లాంట్ బదిలీ పై వెళ్తున్న వి.వి.సుధాకర్ రెడ్డి, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తు కార్పోరేట్ భూగర్భ గనుల విభాగానికి బదిలీపై వెళ్తున్న కె. యాదయ్య లను రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు బుధవారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలుతెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలుప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్పోటు జియంలు బి.వి.సత్య నారాయణ, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, కె. జనార్దన్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు, రాజేంద్ర కుమార్, బి.టి.మురళీ కృష్ణ, రాజారెడ్డి, రాజేశ్వరి, రవి చరణ్, సునీల్ ప్రసాద్, తో పాటు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఉద్యమ చరిత్రను తక్కువ చేసి మాట్లాడటం సరికాదు

మరిపెడ: జూన్3;(ప్రభాత వార్త);



తెలంగాణ ఉద్యమ చరిత్ర, అమరవీరుల త్యాగాలు మరియు రాష్ట్ర అస్తిత్వాన్ని కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలు బాధాక రమని మ వా బూ బా బాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విజయ్ నాయక్ పేర్కొన్నా రు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది విద్యార్థులు, యువత మరియు ప్రజలు దశాబ్దాల పాటు పోరాడి, అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయాలకు వ్యతిరేకంగా "తెలంగాణ గడ్డ మా జాగీరే" అనే నినాదంతో ప్రజలు ఉద్యమించారని, రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను సైతం పక్కనపెట్టి ఉద్యమ బాట పట్టారని తెలిపారు. ముఖ్యంగా ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలు తెలంగాణ ఉద్యమానికి కేంద్ర బిందువులుగా నిలిచాయని అన్నారు.తెలంగాణ ప్రజల మనోభావాలు, ఉద్యమ చరిత్రపై అవగాహనతోనే రాజకీయ నాయకులు వ్యాఖ్యలు చేయాలని సూచించారు. తెలంగాణ అస్తిత్వం, సంస్కృతి, అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. తెలంగాణ ప్రజల అభిమానాన్ని అలసత్వంగా తీసుకుని రాష్ట్ర గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని హెచ్చరించారు.తెలంగాణ చరిత్రను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తూ, అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లు వినియోగించే వారిపై కఠిన చర్యలు తప్పవు

రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్

రామగిరి ప్రభాతవార్త



వాహనాల సైలెన్సర్లలో అనుమతి లేకుండా మార్పులు చేసి అధిక శబ్దం కలిగించే విధంగా ఉపయోగిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని కల్వచర్ల గ్రామంలో మాడిఫైడ్ సైలెన్సర్లు ఉపయోగించి అధిక శబ్దాలతో సౌండ్ పొల్యూషన్ సృష్టిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్లను గుర్తించి వాటిని తొలగించి వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీ ద్వారా అందించిన ఒరిజినల్ సైలెన్సర్లను మాత్రమే వినియోగించాలని సూచించారు. అలాగే తిరిగి మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగించినట్లయితే, అట్టి వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేసి, వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లను వినియోగించే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సురక్షిత ప్రయాణం అలాగే ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే ఎవరైనా అధిక శబ్దం కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్నట్లు గమనించినట్లయితే సమాచారం అందించాలని సూచించారు.